RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 24 ఏప్రిల్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:274

# కేబినెట్ మీటింగ్ నిర్ణయాలు

**ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో చర్చలకు రావాలి –**

**కార్మిక సంఘాలకు మంత్రివర్గం విజ్ఞప్తి**

**మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస రెడ్డి,**

**వాకిటి శ్రీహరి పత్రికా సమావేశంలో వెల్లడించారు.**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** 1. ఆర్టీసీ సమ్మె విరమించాలని ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. మీ సమస్యలను పరిష్కరించాలనే సానుకూల వైఖరితోనే ప్రభుత్వం అధికారుల కమిటీ వేసింది. రేపు ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది.

2. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుపై గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మంత్రివర్గం చర్చించింది. జ్యుడిషియల్ కమిషన్ నియామకాన్ని హైకోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుబట్టలేదు. జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని కూడా అభిప్రాయపడింది. పిటిషనర్లకు నోటీసులు ఇవ్వలేదనే కేవలం సాంకేతిక కారణాలను హైకోర్టు తప్పుబట్టింది. ఈ నివేదికలో వారిపై ప్రస్తావించిన అంశాలు అమల్లో ఉండవని, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని మాత్రమే తీర్పునిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, లోపాలు, అక్రమాలపై సీబీఐ దర్యాప్తునకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. తొమ్మిది నెలలైనా సీబీఐ దర్యాప్తు ఇంకా ప్రారంభం కాలేదు. హైకోర్టు తీర్పు సీబీఐ దర్యాప్తునకు ఎలాంటి అడ్డంకిగా లేదని న్యాయ నిపుణులు తెలియజేశారు. అందుకే సీబీఐ దర్యాప్తును వేగవంతం చేయాలని ప్రభుత్వం తరఫున మరోసారి సీబీఐని కోరాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు మొత్తం పరిశీలించిన తర్వాత ఢిల్లీలో ఉన్న న్యాయ నిపుణులతో సంప్రదించి, సుప్రీంకోర్టుకు వెళ్లాలా.. లేదా.. అనేది, వారిచ్చే సలహాలు సూచనల ఆధారంగా నడుచుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

3. గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాలిఖ్సనవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది.

4. రాష్ట్రంలో పదవీ కాలం పూర్తయిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు (PACS) నామినేట్ పద్ధతిన పాలకవర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

5. గచ్చిబౌలి స్టేడియాన్ని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) పద్ధతిలో అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 76 ఎకరాల్లో 64 ఎకరాల్లో 21 రకాల స్పోర్ట్స్‌కు సంబంధించిన సౌకర్యాలు కల్పించడంతో పాటు అవుట్ డోర్ స్టేడియం సామర్థ్యం 20 వేల నుంచి 50 వేలకు పెంచాలని నిర్ణయించింది. స్విమ్మింగ్ పూల్ సామర్థ్యం పెంపుతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు... క్రీడాకారులకు వసతి, శిక్షణ సౌకర్యాలు కల్పించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మిగిలిన 12 ఎకరాలను డెవలపర్స్ కు ఇచ్చి కమర్షియల్ యాక్టవిటీస్‌కు అనుమతి... కమర్షియల్ యాక్టవిటీస్‌తో వచ్చే రెవెన్యూను స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్వహణ, క్రీడాకారుల వసతి, శిక్షణ ఇతర కార్యక్రమాలకు ఉపయోగించాలని కేబినెట్ నిర్ణయించింది.

6. మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజల చిరకాల కోరిక చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది. మహాదేవ్‌పూర్, కాటారం, మల్హర్ రావు, మహాముత్తారం మండలాల్లో దాదాపు 45 వేల ఎకరాలకు, 63 గ్రామాల ప్రజలకు ఈ ప్రాజెక్టుతో ప్రయోజనం చేకూరుతుంది. భూసేకరణ కారణంగా ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది. ఈ ప్రాజెక్టుకు దాదాపు 2427 ఎకరాల భూమి అవసరం.

ఇప్పటివరకు 1020 ఎకరాలు సేకరించారు. మిగిలిన భూసేకరణకు అవసరమయ్యే రూ.166.67 కోట్ల ప్రతిపాదనలకు కేబినేట్ ఆమోదం తెలిపింది.

7. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాల్లో మంచిర్యాల జిల్లా హాజీపూర్ రెవెన్యూ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్కు చెందిన 85.10 ఎకరాలను మత్స్య శాఖకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

## ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిధానాలు వద్దు.



**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ,** ఉద్యమంలో మనం కొట్లాడినం.

తెలంగాణ వచ్చాక గత ప్రభుత్వంలో 58 రోజులు సమ్మె చేసి.. 36 మంది మరణించినా పట్టించుకోలేదు.

ఆర్టీసీకి 10వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించింది.

తెలంగాణ మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కానుకగా ఇచ్చాము.

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని కోరుతున్నాం.



డిజిపిగా పదోన్నతి పొందిన అధికారులు మహేష్ భగవత్, అనిల్ కుమార్, శ్రీమతి స్వాతి లక్రా, వీవీ శ్రీనివాస రావు, శ్రీమతి చారు సిన్హా ఈ రోజు మర్యాదపూర్వకంగా తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

**74తమిళనాడు, బెంగాల్ లో**

**భారీ పోలింగ్**

**ఈవీఎంలలో నేతల**

**తలరాతలు**

**వార్తా 2 లో**

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారు

## మహేష్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (TPCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి.

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళు_న్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది.

ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముహూర్తం

తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు.

రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా పార్టీ కేడర్‌ను సిద్ధం చేయడమే తమ తక్షణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి శిత్తశుద్ధి ఉంది.

## దామోదర రాజనరసింహ మంత్రి



ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆర్టీసీ ఉద్యోగిని హైదరాబాద్ షిఫ్ట్ చేస్తున్నాం.

హైదర్గుడా అపోలోలో మెరుగైన చికిత్స అందిస్తాం.

ఆర్టీసీ కార్మికులు ఆవేశపడొద్దు... చర్చలు జరుపుదాం.

ఆర్టీసీ కార్మికులు మా కుటుంబ సభ్యులు.

బావోద్వేగాలతో సమస్యలు పరిష్కారం కావు.

## సంయమనం పాటించండి... సమ్మె విరమించండి

## ఆర్టీసీ కార్మికులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి



ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రజాబలం

24 ఏప్రిల్ 2026 శుక్రవారం

# రాజకీయ ప్రత్యర్థులుగా ఆడపడుచులు

సాధారణంగా రాజకీయ పార్టీలు వేర్వేరు మార్గాల్లో వెళ్తుంటాయి. సిద్ధాంతాలతో పాటు భావజాలం వేరువేరుగా ఉంటుంది. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే కానీ.. వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన విపక్షాలుగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఒకే సారూప్యతతో ముందుకు వెళ్లడం విశేషం. చాలా అంశాల్లో ఆ రెండు పార్టీలు ఒకే విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకే రకమైన వ్యవహార శైలి.. ఒకే రకమైన భావజాలం రెండు పార్టీల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.అలా జరుగుతుందా కేసీఆర్, జగన్ నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలీ అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. స్టూడెంట్స్‌పై వేధింపుల ఆరోపణలు నిజమేగోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అవుతున్నారు. ఆయన ప్రజల్లోకి వచ్చింది చాలా తక్కువ. అలాగని అసెంబ్లీకి వెళ్ళరు. టైగర్ కు టైం వచ్చింది అంటూ పార్టీ శ్రేణులు గర్వంగా చెబుతుంటాయి. కానీ ఆయన ప్రజల్లోకి వచ్చింది లేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి తీరు సైతం అలానే ఉంటుంది. ఆయన ప్యాలెస్ ల చుట్టూ తిరుగుతుంటారు. వారంలో నాలుగు రోజులపాటు బెంగళూరు ఎలాహంక ప్యాలెస్ లో ఉంటారు. మూడు రోజులు తాడేపల్లి ప్యాలెస్ లో గడుపుతారు. ఇప్పుడు హైదరాబాద్ ప్యాలెస్ కి వెళ్తానంటున్నారు. ఈయన సైతం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. ప్రజల మధ్యకు వచ్చే సాహసం చేయడం లేదు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో తమదే అధికారం అని ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు.ఎన్డీఏ ప్రభుత్వం విషయంలో సైతం వీరు సానుకూలంగానే ఉంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయితే కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకుంటూ మాట్లాడేవారు. వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కేంద్రానికి చిన్న విమర్శ కూడా చేయడం లేదు. జగన్మోహన్ రెడ్డి తీరు గురించి చెప్పనవసరం లేదు. విమర్శలు చేయలేదు సరి కదా.. తిరిగి వ్యతిరేక కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అప్పట్లో ప్రత్యేక హోదా విషయంలో చిన్నపాటి విమర్శలు కూడా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. రెండు పార్టీలకు ఆడపడుచుల బెడద తప్పడం లేదు. ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు షర్మిల. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. తెలంగాణలో సోదరుడు కేటీఆర్ తో పాటు తండ్రిని వ్యతిరేకిస్తున్నారు కవిత. ఘాటైన విమర్శలు చేస్తూ సొంత పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు కవిత. అయితే ఈ ఇద్దరు ఆడబిడ్డలకు సోదరుల కాలకేయ సోషల్ మీడియా సైన్యం చుక్కలు చూపిస్తోంది. మరోవైపు ఏపీలో జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలకు సిద్ధపడుతున్నారు. వారికి పోటీగా చెల్లెలు సైతం పాదయాత్ర దిశగా ఆలోచనలు చేస్తున్నారట. మరోవైపు జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎలివేషన్లు మామూలుగా ఉండవు. చిన్నపిల్లల సీన్ క్రియేట్ చేస్తారు. జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పి ఏడుస్తారు. అయితే ఈ ఎలివేషన్లు వెనుక ఐప్యాక్ హస్తం ఉంటుంది. అటువంటిదే ఇటీవల తెలంగాణలో కెసిఆర్ కూడా చేసి చూపించారు. జగిత్యాల సభకు వెళ్తున్న క్రమంలో ఓ తండ్రి చెంతనే ఉన్న పిల్లకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి ఆశ్చర్యపరిచారు. అదంతా ఎలివేషన్లలో భాగమేనని తెలుస్తోంది. ఇలా ఆ రెండు పార్టీల భావసారుప్యత ప్రతి దాంట్లోనూ కనిపిస్తోంది.ఇపుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉన్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

# 74 తమిళనాడు, బెంగాల్ లో భారీ పోలింగ్

## ఈవీఎంలలో నేతల తలరాతలు

చెన్నై, ఏప్రిల్ 23 తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిందిపశ్చిమ బెంగాల్ లో తొలి విడత పోలింగ్ లో భాగంగా నేడు 152 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 23, గురువారం ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఇదిలా ఉంటే తమిళనాడు రాజధాని చెన్నైలో కేంద్ర మంత్రి ఎల్. మురుగన్, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, నటుడు, రాజకీయ నాయకుడు విజయ్, ప్రముఖ నటులు అజిత్, సూర్యలతో పాటు ఇతర సెలబ్రిటీలు ఆయా పోలింగ్ బూత్‌లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి పోలింగ్ బూత్‌ల లోపల కూడా సందడి నెలకొంది. బూత్‌ల వెలుపల అభిమానులు కేకలు వేస్తుండటంతో, కొందరు వారితో ఫోటోలకు ఫోజులిచ్చారు.వేసవి కాలం కావడంతో తమిళనాట అంతా తీవ్రమైన ఉక్కపోతతో పాటు ఎండలు మండిపోతున్నాయి. అయినా సరే ప్రజలు వేడిని సైతం లెక్క చేయక ఓటు వేయడానికి క్యూ కడుతున్నారు. ఈసారి పోలింగ్ ప్రారంభం నుండే ఓటింగ్ వేగంగా జరుగుతోంది. పోలింగ్ సందర్భంగా నేడు ఇరు రాష్ట్రాల్లో సెలవు ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం 5 గంట వరకు ఉన్న సుమారుగా ఉన్న ఓటింగ్ సరళి ప్రకారం, రాష్ట్రంలో దాదాపు 74 శాతం ఓట్లు నమోదయ్యాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. రాష్ట్రంలో మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వీటన్నింటిలో ఒకే విడతలో గురువారం పోలింగ్ ప్రక్రియ కూడా పూర్తయింది. తమిళనాడులో ప్రధానంగా డీఎంకే, ఏఐఏడీఎంకే, టీవీకేల మధ్య పోటీ నెలకొంది. అయితే, ఈ ఎన్నికల్లో మొత్తం 4,023 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గురువారం జరిగిన పోలింగ్ లో అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తును నిర్వహించారు. తద్వారా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ప్రస్తుతం అందరి చూపు ఎగ్జిట్ పోల్స్ పైకి మళ్లింది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పుడూ డీఎంకే, ఏఐఏడీఎంకే మధ్య ప్రధాన పోటీ ఉండేది.. ప్రస్తుతం సినీ నటుడు విజయ్ టీవీకే పార్టీని స్థాపించడంతోపాటు.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో తన పార్టీ తరపున అభ్యర్థులను బరిలో నిలిపాడు. అంతేకాక.. విస్తృత ప్రచారం నిర్వహించారు. దీంతో ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే అంశం తమిళనాడులోనేకాక దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అందరి చూపు ఎగ్జిట్ పోల్స్ వైపు మళ్లింది. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 6.30గంటలకు వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరగనుంది.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిబంధనల ప్రకారం.. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించడం నిషేధం. ఎందుకంటే.. తమిళనాడుతోపాటు పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. చివరి దశ ఎన్నికలు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతాయి. ఆ రాష్ట్రంలో రెండో దశ పోలింగ్ ఈనెల 29వ తేదీన జరుగుతుంది. దీంతో ఐదు రాష్ట్రాలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో 29వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు తమిళనాడుసహా ఐదు రాష్ట్రాలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ వెల్లడి కానున్నాయి.తమిళనాడు రాష్ట్రంలో మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వీటన్నింటిలో ఒకే విడతలో పోలింగ్ ముగిసింది. ఇక్కడ డీఎంకే, ఏఐఏడీఎంకే, టీవీకేల మధ్య పోటీ నెలకొంది. అయితే, ఈ ఎన్నికల్లో మొత్తం 4,023 మంది అభ్యర్థులు బరిలో నిలవగా.. 5.73కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.93కోట్ల మంది మహిళలు, 2.83 కోట్ల మంది పురుషులున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం 75,064 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 294 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను తొలి దశలో 16 జిల్లాల్లో 152 స్థానాలకు ఇవాళ పోలింగ్ కొనసాగుతుంది. ఎన్నికల బరిలో 1,478 మంది అభ్యర్థులు బరిలో నిలవగా.. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. 8వేలకుపైగా అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఆ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. గత ఎన్నికల్లో ఈ 152 స్థానాల్లో 93 తృణమూల్ గెలుచుకోగా.. 59 స్థానాలను బీజేపీ దక్కించుకుంది. ఇదిలాఉంటే.. గురువారం ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభంకాగా.. ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఉదయాన్నే ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

# నర్సంపేట డిపోలో ఆత్మహత్యకు పాల్పడిన RTC డ్రైవర్ శంకర్ గౌడ్ ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






RTC కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదు అన్న మనస్తాపంతో నిప్పంటియించుకొగా, తోటి కార్మికులు వరంగల్ MGM హాస్పిటల్ లో తరలించగా, తక్షణమే స్పందించి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న శంకర్ గౌడ్ ను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు

ఈ ఘటనపై ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందిస్తూ శంకర్ గౌడ్ పరిస్థితిని ఆసుపత్రిలో చూస్తే దుఃఖం వచ్చింది.

ఆర్టీసీ కార్మికులు శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పోలీసులను పెట్టి బస్సులు తిప్పుతుంది.

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.

కెసిఆర్ గారి ప్రభుత్వం లో ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం చేసింది.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల మీద వివక్ష చూపుతుంది.

ఇకపైన ఆర్టీసీ కార్మికుల మీద ఈగ వాలిన కూడా ఊరుకునేది లేదు

శంకర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

కార్మికుల సమ్మెకు బిఆర్ ఎస్ మద్దతు ఎల్లపుడు ఉంటుంది

# తమిళనాడు ఎన్నికలో ఎవరి బలం ఎంత..

## అధికారం ఎవరిది..



తమిళనాడులో గురువారం నాడు తొలి విడత పోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన డీఎంకే, ఏఐడీఎంకే, టీవీకే మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఐదేళ్లకు ఒకసారి అధికారాన్నీ మార్చేసే తీర్పునిచ్చే తమిళ తంబీలు ఈ సారి ఏ పార్టీకి అధికారం కట్టబెడతారోనని ఉత్కంఠ నెలకొంది. ఈ త్రిముఖ పోటీలో ఏ పార్టీ బలం ఎంత.. ఎవరు అధికారాన్ని చేజిక్కించుకుంటారో అన్న అంచనాలు చక్కర్లు కొడుతున్నాయి.

డీఎంకే

అధికార డీఎంకే పార్టీ 14 పార్టీలతో కలిసి ఈసారి ఎన్నికల బరిలో నిలిచింది. 164 స్థానాల్లో డీఎంకే సొంతగా పోటీ చేస్తూ మిగిలిన స్థానాల్లో కూటమి అభ్యర్థులు పోటీచేస్తున్నారు. స్థూలంగా పరిశీలిస్తే డీఎంకే క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న పార్టీ. తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందించడంలో స్టాలిన్ సక్సెస్ అయ్యారు. తమిళ జాతీయ వాదం ఈ పార్టీకి కలిసొచ్చే మరొక అంశం. మధ్యతరగతి వర్గాలు డీఎంకే పట్ల సానుకులంగా ఉన్నాయి. అలాగే ముస్లిమ్ మైనారిటీలు మద్దతూ కూడా ఈ పార్టీకి ఎక్కువ ఉంది. దక్షిణతమిళనాడులో ప్రధాన కులాన్ని డీఎంకే తనవైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యారు. పోల్ మేనేజిమెంట్ లోను డీఎంకే చాలా స్ట్రాంగ్ గా ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమంతో తమిళ ఆత్మగౌరవం అంటే డీఎంకే అనే భావాన్ని ప్రజలలో కలిగించారు. అయితే అవినీతి ఆరోపణలు, హిందూ వ్యతిరేక సంఘటనలు, మహిళపై అఘాయిత్యాలు వంటివి పెరగడం, డ్రగ్స్ వంటివి రాష్ట్రంలో పెరిగాయి. అలాగే ఉద్యోగులలో కొంత వ్యతిరేకత ఆ పార్టీకి నెగిటివ్ అంశాలుగా చెప్పుకోవచ్చు..

ఏఐఏడిఎంకే : మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంగా ప్రభావం కోల్పోయిన అన్నాడీఎంకే పార్టీకి ఇప్పటికి గ్రౌండ్ లెవల్ క్యాడర్ బలంగా ఉంది. పన్నీర్ సెల్వం, పళనిస్వామి మధ్య విభేదాలతో క్యాడర్ లో కొంత చీలిక వచ్చిన పాలినిస్వామి పార్టీని, కార్యకర్తలను ఒకతాటిపైకి తేగలిగారు.ఈ ఎన్నికల్లో 166 స్థానాల్లో పోటీ చేస్తున్న అన్నాడీఎంకేకు బీజేపీ, అన్బుమణి రామదాస్ పార్టీ పీఎంకే మద్దుతు కాస్త కలిసొచ్చే అంశం. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్, టివికే విజయ్ మాదిరిగా అన్నాడీఎంకే సీఎం అభ్యర్థి పళినిస్వామికి మాస్ అప్పీరియయన్స్ లేదు. అలాగే విజయ్ పార్టీ నుండి అన్నాడీఎంకేకు భారీ ముప్పు పొంచి ఉందని పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం.

టీవికే : సినీ నటుడు విజయ్ కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. సినిమాలలో స్టార్ గా కొనసాగుతున్న విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్పేసి రాజకీయాలలో ఎంట్రీ ఇవ్వడంతో తమిళనాడు పాలిటిక్స్ ఒక్కసారిగా వేడెక్కాయి. స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ఉండడం, అలాగే క్రిస్టియన్ మైనారిటీ ఓట్ బ్యాంక్ విజయ్ కు బిగ్ అడ్వాంటేజ్. యువత, మహిళలు విజయ్ కు మద్దతు ఉంది. అలాగే పార్టీకి గ్రామ స్థాయిలో ఓట్ బ్యాంక్ లేకపోవడం, బూత్ లెవల్ లో క్యాడర్ లేకపోవడం విజయ్ పార్టీకి నెగిటివ్ అంశం. దానికి తోడు కరూర్ తొక్కిసలాట, భార్యతో విడాకులు, త్రిషతో వ్యవహారం విజయ్ ను ఇబ్బందిపెట్టె అంశాలు. కానీ వాటిని ప్రజలు ఎంతవరకు పట్టించుకుంటారు అనేది చెప్పలేం. మరోవైపు విజయ్ సభలకు భారీగా జనం వస్తున్నారు కానీ అవి ఎంతవరకు ఓట్లుగా మారతాయనేది చూడాలి. దానికి తోడు విజయ్ పార్టీలో టికెట్లు పొందిన వారు డీఎంకే, అన్నాడీఎంకే నుండి వచ్చిన వారు కేవలం డిజిటిల్ మీడియాపై ఎక్కవ ఆధారపడి ఎన్నిలకు వెళ్తున్నారు విజయ్.

అధికార డీఎంకే పార్టీపై ఉన్న వ్యతిరేక ఓటు బ్యాంకును కొత్తగా వచ్చిన ౨ఐఐ పార్టీ విజయ్ చీల్చడం డీఎంకే కు ప్లస్ పాయింట్. కానీ అది అన్నాడీఎంకేకు భారీ నష్టం కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే విజయ్ కు కూడా భారీగా ఓట్లు పడతాయని.. మొత్తంగా చూస్తే డీఎంకే కొంత సానుకూల పవనాలు ఉన్నా కూడా తమిళ తంబీలు ఎప్పుడు ఎవరికీ అధికారం కట్టబెడతారో ఎవరికీ ఎలాంటి షాక్ ఇస్తారో చెప్పలేమని తెలిపారు. ఈ త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారో మే4న తెలుస్తుంది.

# నక్సల్బరీ విప్లవ వసంత మేఘ గర్జన

## పేదల విల్లిన పోరాటాలు నిర్మిచేందుకు తప్పా అంతరించటానికి కాదు

## సిపిఐ యమ్ ఎల్) రాంచంద్రన్ జాతీయ కార్యదర్శిమల్లేపల్లి ప్రభాకర్,



హైదరాబాద్ ఏప్రిల్ 22;:సిపిఐ ( ఎమ్ ఎల్ ) పార్జి ఏర్పడి 57 సంవత్సరాలనుండి భూమి, బుక్స్, పీడిత ప్రజల విముక్తి కోసం, ఎందరో వీడిత ప్రజా అమరులు రాజ్యం చేతిలో చంప బడ్డారు, అనేక మంది జైల్లో మగ్గుతున్నారు. కేవలం కొంతమంది సౌభాగ్యా ల కోసం, దేశం లో ఉన్న అడివి, సహజ సంపద దోపిడీ కోసం కోట్ల మంది, ఆదివాసి జీవితాలను అంతం చేశారు, చాల మందిని దాపివేశారు, చాలా మందిని జైల్లో నిర్భదించారు. సీపీఐ ( యమ్ ఎల్) పార్టీ ఏర్పడ్డ నుంచి, దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనలు, మైనార్టీలు, ఏంతో ఆత్మ గౌరవం తో పార్టీ లో చేరి బస్వాధీనతి చేసుకొని, గ్రామంలో అంటరానితనం, బస్వాముల దోపిడీ, ఫారెస్ట్ దోపిడీ, వడ్డీ వ్య పరుల దోపిడి, అంతరించి పెదలే గ్రామ స్వరాజ్యలు ఏర్పారచుకొన్నారు అని మాకంటూ కొండంత అండ పార్టీ ఉన్నది అనే భారసాతో తెలంగాణ రైతంగా సాయు దా పోరాటం, శ్రీకాకుళం విప్లన పోరాటాలు, జీగిత్యాల జేత్రయాత్ర, విద్యార్థులు గ్రామాలకు తరాలండి నినాదాలతో విప్లవ పోరాటాలతో భారత దేశం లో దళితులు, బడుగు, బలహీనలు, తమ అసిత్వ పోరాటాలతో, పార్టీ చూపిన సంఘీక



సమానత్వతో జీవనం సాగించారు, ఇది విప్లవ వసంత మేఘా గర్జన స్ఫూర్తితో ఎన్నో త్యాగాలతో ప్రజా లో వచ్చిన మార్పు,

ఈ మార్పును సహించలేని, మనువాదదర్మం, బ్రాహ్మనియా, మోడీ అడ్డం పెట్టు కొని, ఆకాండ హిందూ దేశం పేరుతో, మను దర్మం అమలు కోసం తీవ్రంగ్గా కృషి చేస్తున్నది, ఇందులో భాగమే ఆదివాసి ల అడివి నుండి తరిమివేత, దళితుల పై దాడులు, మైనారటి ల పై దాడులు, అంటేద్కర్ రాసిన రాజ్యాంగం పై దాడులు, దేశం మొత్తం అల్లాకొల్లంగా మరింది, దేశంలో మొత్తం నిరుద్యోగం, కార్మికుల కు పని లేదు, వలసలు, మరో పక్క మధ్యభారతా దేశం మొత్తం అక్రమ మైనింగ్ వ్య తిరేక పోరాటాలు ఆదివాసీలు కొనసాగిస్తున్నారు, మోడీ అప్రకటిత ఏమర్జెన్సయి కి వ్యతిరేకంగ, విప్లవ సమూస్తలు, అభ్యుదయ, ప్రగతిశీల,, అంబేద్కర్ వదులు, కావులు, మేధావులు, ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ప్రత్నమయ్య దారి చూపాలి, అందుకోసం ప్రజా ప్రత్నమయ్య వేదిక కూడా ఏర్పాటు చేసుకోవాలి అన్నారు

ఈ ఖఆర్యక్రమం లో – తెలంగాణరోష్ట్ర) కర్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్, ఆంధ్రప్రదేశ్ ర కర్ర దర్శి జయరామ్–

మహారాష్ట్ర కార్యదర్శి దింగంబర్,పిఓడబ్లు జాతయ అద్యక్షరాలు సంపంగి పద్మక్క

నకిరేకంటి చిట్టిబాబు . సుదకర్,

అధికార ప్రతినిధి

మాహరాష్ట్ర కమిటీ సభ్యులు మతువబయి,

రంనందో. లక్ష్మన్. తదితరలు పాల్గొన్నారు.

# గీతా సమ్మర్ క్యాంప్ 250 కంటే పైగా పిల్లలు సమ్మర్ క్యాంప్ రిజిస్ట్రేషన్..




**కూకట్పల్లి (ప్రజబలం ) ఏప్రిల్ 23:** కూకట్పల్లి లో పెట్టిన గీతా సమ్మర్ క్యాంప్ 2026 ఎంతో ఘనంగా మొదలైంది. 250 కంటే పైగా పిల్లలు ఈ సమ్మర్ క్యాంప్ రిజిస్ట్రేషన్ చేసుకొని, అందరు మొదటి రోజునే ఎంతో ఉత్సాహంగా హరినామ సంకీర్తనతో ఈ కార్యక్రమాన్ని సుసంపన్నం చేశారు. గీతా సమ్మర్ క్యాంప్ కూకట్పల్లి లోని పి ఎన్ ఎం స్కూల్ లో జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అరికెపూడి గాంధీ అలాగే పి ఎన్ ఎం స్కూల్ ప్రెసిడెంట్ ఎ.జలవెందర్ , స్కూల్ ప్రిన్సిపాల్ మిస్ . సుధ తో పాటు ఇస్కాన్ కూకట్పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి ఎంతో విజయవంతంగా ఈ ప్రారంభోత్సవాన్ని మొదలుపెట్టారు. అరికెపూడి గాంధీ మాట్లాడుతూ పిల్లలకు ఎంతో అవసరమైన జ్ఞానాన్ని, క్రమశిక్షణని ఇస్కాన్ కూకట్పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి కొన్ని ఏళ్ల నుండి ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే క్రమశిక్షణ లేకపోవడం వల్లనే పిల్లలు తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అని చెప్పి, ప్రస్తుత యువతరానికి గీతా సమ్మర్ క్యాంప్ యొక్క అవశ్యకతను తెలియచేశారు. ఎన్ని ఖరీదైన సమ్మర్ క్యాంప్లు ఉన్నా ఇస్కాన్ సమ్మర్ క్యాంప్ జాయిన్ చేస్తున్న వారి తల్లిదండ్రులకి అభినందనలు తెలియచేశారు. “ఇక్కడ ఈ 9 రోజుల క్యాంప్ చివరి రోజు వరకు మీ పిల్లలలో జ్ఞానం, యోగ, క్రమశిక్షణ ఇలా అన్ని మీరు చూడవచ్చు” అని చెప్పి తన ప్రసంగాన్ని ముగించారు.

పిఎన్ఎం ప్రెసిడెంట్ జలవెందర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకున్న పిల్లలకి అభినందనలు ఈ కార్యక్రమం జరగడం తమకి సంతోషకరమైన విషయం అని, అలాగే పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తుంది అని ఆయన తెలియచేశారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ మిస్ . సుధా మాట్లాడుతూ “ గీతా సమ్మర్ క్యాంప్ లో మీరు చాలా నేర్చుకుంటారు, బాగా ఆనందాన్ని పొందుతారు అన్నారు, అలాగే ఇక్కడ (పిల్లలు) మీరంతా కూడా భగవద్గీత తో పాటు, శ్లోకాలు, కథలు, డాన్స్, ఆర్ట్, క్రాఫ్ట్ అన్ని ఆడుతూ, పాడుతూ నేర్చుకోవచ్చు అని చెప్పి పిల్లలకి ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు.

ఇస్కాన్ కూకట్పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి మాట్లాడుతూ ఎమ్మెల్యే కి, స్కూల్ యాజమాన్యానికి, అలాగే గీతా సమ్మర్ క్యాంప్ లో తమ పిల్లలని జాయిన్ చేస్తున్న తల్లిదండ్రులందరికి, పిల్లలకి జ్ఞానాన్ని భోదించడానికి కృషి చేస్తున్న ప్రతి ఇస్కాన్ సభ్యులందరికి, వాలంటీర్స్ కి పేరుపేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి సీఎం చంద్రబాబు నాయుడు



అనకాపల్లి రాంబిల్లిలో 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ఇన్గాట్-వేఫర్ ప్లాంట్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసారు.

తరువాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డి వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే సంపద కలిగిన ప్రాంతం. వి శా ఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుందని అన్నారు.




కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు ఈ సోలార్ వేఫర్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో పెట్టుబడులు పెట్టి దాని కోసం ఆయన ఏపీని ఎంచుకున్నారు. అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నామని అన్నారు.



2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థ ధ్వంసం అయ్యింది. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని గత పాలకులు వేసి ట్రూ ఆప్ ఛార్జీలు వసూలు చేశారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఎంఓయూలు సిద్ధమై పోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నామనపి అన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ కొరకు సికింద్రాబాద్ పీజీ కాలేజ్ లో విద్యార్థులతో మొదలైన నిరసన దీక్ష




హైద్రాబాద్ ఏప్రిల్ 23 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సికింద్రాబాద్ జిల్లా పీజీ కాలేజ్ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ కొరకు నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది...

కార్యక్రమానికి అతిథిగా వచ్చిన ఏబీవీపీ సిటీ సెక్రెటరీపృథ్వి తేజ గారు మాట్లాడుతూ రాష్టంలో 10,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయులు పెండింగ్ లో ఉన్నాయి. ఇవి విద్యార్థుల బిక్ష కాదు విద్యార్థుల హక్కు.1200 మంది ఆత్మ బలిదానానికి న్యాయం లేకుండా పోతుంది. తెలంగాణ రాష్టంలో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యార్థి జీవితాలకు న్యాయం జరగడం లేదు. ప్రభుత్వం రాకముందు మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలన్నీ కూడా నోటి మాటకే పరిమితమయ్యాయి. ాజ,ాు విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లకిచ్చే నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా తిరిగి వెనక్కి వెళ్తున్నాయి. ఈరోజు నిరసన దీక్షతో మొదలైనటువంటి ఈ కార్యక్రమాన్ని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసే వరకు ధర్నాలు,రాసారోకోలు, ముట్టడిలు నిరసనలు ఇలా మరో తెలంగాణ ఉద్యమాన్ని తీసుకువస్తామని హెచ్చరించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్, సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణ, యూనివర్సిటీ ప్రెసిడెంట్ అభినయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిద్దెల గౌతమ్, నగర కార్యదర్శి పవన్, గణేష్, రవి, శ్రీకాంత్, విజయ్,వంశీ, కిషోర్, విజయ్ కుమార్, దుర్గేష్, ప్రణయ్, సిద్దు, ప్రశాంత్, బెండ్మాన్, సాయి, సాయితేజ, వెన్నెల, నీరజ,బిస్మా మొదలగుణ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో ప్రతి ఆలయాన్ని కూడా భక్తిశ్రద్ధలతో అభివృద్ధి చేస్తున్నాం ఆనం

పొదలకూరు : రాష్ట్రంలోని ఆలయాల పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత కలిగి ప్రతి ఆలయం కూడా ఆధ్యాత్మిక శోభతో పరిఢవిల్లేలా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఉదయం పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానం మహా కుంభాభిషేక కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు, దేవాదాయశాఖ అధికారులు, స్థానిక నేతలు వారికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ విరువూరులో పురాతన శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించామని తెలిపారు. దేవాదాయశాఖ కామన్గుడ్ ఫండ్ నుంచి రూ.40 లక్షలు, దాతలు మరియు ఆలయ కమిటీ సభ్యుల నుంచి రూ.10 లక్షలు సమకూర్చి మొత్తం రూ.50 లక్షలతో పనులు పూర్తి చేశామని చెప్పారు. ఆలయ అంతరాలయం, గర్భగుడి నిర్మాణాలను పూర్తిగా గ్రానైట్తో నిర్మించినట్లు వెల్లడించారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి సూచనల మేరకు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దేవాదాయశాఖ ఇంజనీర్లు, స్థపతులతో కలిసి మిగిలిన నిర్మాణాలపై ప్రణాళికలు సిద్ధం చేసి పెండింగ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5900కు పైగా ఆలయాలకు ప్రతినెలా రూ.10వేలు చొప్పున పూజారుల ఖాతాలకు జమచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 600కు పైగా పురాతన ఆలయాల పునర్నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే టిటిడి ఆధ్వర్యంలో రాబోయే రెండేళ్లలో 5వేల కొత్త ఆలయాల నిర్మాణానికి రూ.750 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# ఏపీ బీజేపీని లైట్ తీసుకుంటున్న అధిష్టానం

## ఆశలొద్దు.. పనిచేయండి

విజయవాడ, ఏప్రిల్ 23, బీజేపీ ఏపీ నేతలకు ఇక పదవులు దక్కే అవకాశం లేదని పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ బీజేపీలో పదవుల కోసం ఆశావహులు చాలా మంది ఉన్నారు. కానీ ఇప్పటి వరకూ కూటమిలో ఉండటంతో వచ్చిన అవకాశాలను ఈ రాష్ట్ర నాయకులతోనే పదవులతో భర్తీ చేస్తుంది. కంభంపాటి హరిబాబుకు గవర్నర్ పదవి వచ్చింది. శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రి పదవి దక్కింది. రాష్ట్ర మంత్రివర్గంలో సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. ఎమ్మెల్సీగా సోము వీర్రాజును ఎంపిక చేశారు. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా నర్సాపురం నేత వెంకట సత్యనారాయణను ఎంపిక చేసి అందరినీ ఆశ్చర్యంలోముంచెత్తించారు.ఇక రానున్న ఏ పదవుల్లోనూ బీజేపీ రాష్ట్ర నేతలకు అవకాశాలు లేవని చెబుతున్నారు. ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అయినా దానిపై పెద్దగా కేంద్ర నాయకత్వం ఆసక్తి చూపడం లేదు. ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవి కోసం విష్ణు వర్ధన్ రెడ్డితో పాటు పలువురు నేతలు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. అయితే వచ్చే జూన్ నెలలో ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాల్లో ఒక స్థానం బీజేపీకి లభించనుంది. అందులో తమిళనాడు నేత అన్నామలైకు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అన్నామలైను పెద్దల సభకు ఏపీ నుంచి పంపాలని యోచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎంత మొత్తుకున్నా ఇక పార్టీ ఎదిగే పరిస్థితి లేదు. అయినా ఏపీ వల్ల రాజకీయంగా తమకు కలిగే నష్టం ప్రత్యేకంగా ఏమీ లేదన్న అభిప్రాయంలో కేంద్ర నాయకత్వం ఉన్నట్లు తెలిసింది. టీడీపీతో ఎటూ బీజేపీ పొత్తులో ఉంటుంది. ఒకవేళ వైసీపీ వచ్చినప్పటికీ తమకు కేంద్రంలో మద్దతు లభిస్తుంది. అందువల్ల మిగిలిన రాష్ట్రాల్లో బలం పెంచుకునే ప్రయత్నంలో కేంద్ర నాయకత్వం ఉన్నట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పదవులను రాష్ట్ర నేతలను కాకుండా ఇతర ప్రాంత నేతలకు ఇచ్చే అవకాశాలున్నాయన్నది పార్టీ అత్యున్నత స్థాయి వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రాజ్యసభ సభ్యుడిగా తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్యకు ఇచ్చారు. ఇప్పుడు మరోసారి తమిళనాడుకు చెందిన అన్నామలైకు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. మరి ఏపీ బీజేపీ నేతలకు ఇది షాకింగ్ వార్త అనే చెప్పాలి.

## టీడీపీ, జనసేనల మౌనం ఎందుకో...

విజయవాడ, ఏప్రిల్ 23, ఆంధ్రప్రదేశ్ లో కూటమి పార్టీల మధ్య ఎక్కడా సఖ్యత కనిపించడం లేదు. ఇది నిజంగా పార్టీ నాయకత్వానికి తెలిసీ మౌనంగా ఉంటుందా? లేకపోతే ఎన్నికల నాటికి సర్దుకుంటాయని భావిస్తుందో తెలియదు కాని రోజురోజుకూ మూడు పార్టీల మధ్య విభేదాలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. నేతల మధ్య సమన్వయం చేసే వారు లేరు. పార్టీ క్రమశిక్షణ కమిటీలు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో కూటమి నేతల పోరాటాలు వీధిపోరాటాలుగా మారాయి. అంతెందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహించే పిఠాపురం నియోజకవర్గంలోనే టీడీపీ, జనసేన నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉంది. రెండు పార్టీలూ కలవలేనంతగా విడిపోయాయి.రాష్ట్ర స్థాయిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల మధ్య మంచి అవగాహన ఉంది. ఇరువురూ ఒకరినొకరు సంప్రదించుకుంటూ ఎవరినీ నొప్పించకుండా నిర్ణయం తీసుకుంటున్నారు. కానీ పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేగా ఎన్నికయిన పిఠాపురం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నకు మాత్రం ఎవరి వద్దా సమాధానం దొరకడం లేదు. ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో పెట్టకపోవడంపై మాజీ ఎమ్మెల్యే వర్మ మండిపడ్డారు. అధికారులపై ఆయన ఫైర్ అయ్యారు. జనసేన ఇన్ ఛార్జి పెండెం దొరబాబుతోనే ఒక్క పవన్ కల్యాణ్ ఫొటో మాత్రమే ఉంచడమేంటని ప్రశ్నించారు. మట్టి తోలుకునే వాడు వచ్చి ఇప్పుడు చెరువులు తవ్వేందుకు ప్రయత్నిస్తున్నాడని వర్మ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము ఇక్కడ పుట్టి పెరగామని, దత్తతకు రాలేదని అనడంతో జనసేన నేతలు మండిపడ్డారుఇటు టీడీపీ కాని, అటు జనసేన కానీ తమ పార్టీ నేతలను సముదాయించే ప్రయత్నాలు చేయకపోవడం, సంధి కుదర్చకపోవడం చూస్తుంటే ఏదో జరుగుతుందన్న అనుమానాలు కలుగుతున్నాయి. పిఠాపురంలోనే తాను మరోసారి పోటీ చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అదే సమయంలో కూటమి పదిహేనేళ్ల పాటు కలసి ఉంటుందని చెబుతున్నప్పటికీ స్థానిక నాయకత్వాన్నిపిలిచి మాట్లాడలేకపోతున్నారు. మరొకవైపు చంద్రబాబు కూడా వర్మ అండ్ కోను కంట్రోల్ లో పెట్టకపోవడం చూస్తుంటే ఈ విభేదాలు ఇలాగే సాగిపోనీ.. తమకు వీరివల్ల నష్టం ఏమీ ఉండదన్న భరోసాలో ఉన్నట్లుంది. మొత్తం మీద పిఠాపురం నియోజకవర్గం వ్యవహారం మాత్రం పార్టీ నేతలకు ఎలా ఉన్నా... కూటమి అభిమానులకు మాత్రం కలవర పెడుతున్నాయి.

## వైసీపీలోకి వెంకట్రామరెడ్డి..

విజయవాడ, ఏప్రిల్ 23, ఏపీలో ఒక విచిత్ర వాతావరణం నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరించారు. కానీ చాలామంది చదువుకున్న వారు, ఉద్యోగాలు చేస్తున్నవారు ముందుగా జగన్మోహన్ రెడ్డికి మద్దతు చెబుతుంటారు. అయితే అది వారి వ్యక్తిగతం కానీ కొందరు ఉద్యోగులు బాహాటంగానే నిబంధనలకు విరుద్ధంగా రాజకీయాలు చేస్తుంటారు. అటువంటి వారికి ఉద్యోగ సంఘం మాజీ నేత వెంకట్రామిరెడ్డి ఎపిసోడ్ చక్కటి ఉదాహరణ. ఆయనకి ఇంకా 15 సంవత్సరాల సర్వీస్ ఉంది. మంచి ఉద్యోగ జీవితం ఉండేది. కానీ దానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పణంగా పెట్టారు వెంకట్రామిరెడ్డి. జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయాలన్న కోణంలో ఉద్యోగ సంఘం నేత ముసుగులో ఆయన చేయని ప్రయత్నం లేదు. ఉద్యోగ నిబంధనల ప్రకారం ఆయన పై వేటు వేసింది కూటమి ప్రభుత్వం. ఉద్యోగిగా డిస్మిస్ అయిన ఆయనకు ప్రభుత్వం నుంచి ఎటువంటి బెనిఫిట్స్ దక్కవు. అయితే ఆయనకు జగన్మోహన్ రెడ్డి ఏ రూపంలో సాయం చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న.గతంలో చాలామంది ఉద్యోగులతో పాటు అధికారులకు పదవులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి వారు తమ ఉద్యోగాలకు స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తర్వాత పార్టీలోకి రప్పించి ఎంపీ తో పాటు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు. గెలిపించి చట్టసభలకు పంపించారు. ఇప్పుడు వెంకట్రామిరెడ్డి ని కూడా అలానే పొలిటికల్ గా ప్రోత్సహిస్తారా లేదా అనేది చూడాలి. కూటమి ప్రభుత్వం వెంకట్రామిరెడ్డి పై వేటు వేసినప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి విపరీతమైన సానుభూతి వచ్చింది. నేతలు ఒక్కొక్కరు ఆయనకు సంఘీభావం చెబుతూ ట్వీట్లు పెట్టారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి లాంటి వారు అయితే వెంకట్రామిరెడ్డి కోసం న్యాయపోరాటం చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే న్యాయపోరాటానికి ఏళ్ల సమయం పడుతుంది. అదే పిలిచి వైసీపీలో ఏదో ఒక పదవి ఇస్తే ఆయన ఖుషి అవుతారు. గతానికి మించి పార్టీ కోసం పని చేస్తారు.ఒక విధంగా చెప్పాలంటే వెంకట్రామిరెడ్డికి కూటమి ప్రభుత్వం పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చింది. ఆయనకు స్వతంత్రత లభించింది. ఎందుకంటే ఉద్యోగ సంఘాల నేత ముసుగులో వైసీపీ కోసం ఆయన పని చేశారు. ఇప్పుడు నిజంగా వైసీపీలో తీసుకొని కీలక బాధ్యతలు కట్టబెడితే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారు. జగన్మోహన్ రెడ్డి నిర్ణయమే ఫైనల్. త్వరలో వెంకట్రామిరెడ్డికి వైసీపీలోకి రప్పించి కీలక పదవి కట్టబెట్టే ప్రయత్నాలు ఉన్నట్లు చర్చ నడుస్తోంది. మరి అందులో వాస్తవం ఎంత ఉందో చూడాలి.

## విజయనగరం జిల్లాపై ప్లాన్..

విజయనగరం, ఏప్రిల్ 23, : ఏపీలో మరోసారి అధికారంలోకి వస్తామని భావిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అధికార కూటమికి గట్టి సవాల్ విసురుతూనే ఉంది. దానికి కారణం బలమైన జిల్లాలు ఆ పార్టీ నేతలకు పట్టుకొమ్మలుగా నిలుస్తూ వచ్చాయి. వచ్చే ఎన్నికల్లో ఆ జిల్లాల్లో ఏకపక్షంగా సీట్లు గెలవడం ద్వారా అధికారంలోకి రావచ్చు అనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన. అయితే దానికి విరుగుడు సీఎం చంద్రబాబుతో పాటు లోకేష్ కనిపెట్టారు. ఎక్కడెక్కడ అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉందో ఆ జిల్లాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఏదో దూకుడుగా రాజకీయాలు చేయడం కాదు.. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును అమాంతం పెంచాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొన్నటి టిడిపి కార్యవర్గాల ప్రకటన వెనుక ఈ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయనగరం లాంటి జిల్లాల విషయంలో చంద్రబాబు ఆలోచన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. పక్కా ప్రణాళిక అన్నట్టు పరిస్థితి ఉంది. గత కొంతకాలంగా విజయనగరం జిల్లాను గమనిస్తున్న లోకేష్ మార్కు కనిపిస్తోంది ఈ కూర్పులో.కుల రాజకీయాలను అడ్డం పెట్టుకుని బొత్స రాణించారు విజయనగరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీతో పాటు వైసీపీలో తనకంటూ ఒక క్రియాశీలక పాత్ర పోషించి జిల్లాను శాసించారు. తన కుటుంబాన్ని మోహరించి జిల్లాను గుత్తాధిపత్యం లో ఉంచుకున్నారు. వ్యవస్థల్లో సైతం తన మనుషులను ఏర్పాటు చేసుకున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న.. ఏ ప్రభుత్వం ఉన్నా తన మాట చెల్లుబాటు అయ్యేలా చేసుకున్నారు. అయితే దీనిని గ్రహించారు చంద్రబాబు. కానీ అశోక్ గజపతిరాజు లాంటి సౌమ్యుడుతో రాజకీయాలు చేసి బొత్సకు చెక్ పెట్టారు కానీ.. ఆయన మూలాలను దెబ్బతీయ లేక పోయారు. అయితే ఇప్పుడు అశోక్ గజపతి రాజును గవర్నర్ లాంటి రాజ్యాంగబద్ధ పదవిలోకి పంపించి.. ఆయనను ఎంతగానో గౌరవం ఇచ్చారు. కుమార్తె అదితి గజపతిరాజుకు ఎమ్మెల్యే పదవి ఇచ్చి రాజకీయ లోటును కూడా తీర్చారు. ఇప్పుడు బొత్స పై అసలు సిసలు రాజకీయం మొదలుపెట్టారు చంద్రబాబు, నారా లోకేష్.మొన్నటి ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకున్నారు అశోక్ గజపతిరాజు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ జిల్లా బాధ్యతలను ఆయనే చూసేవారు. అయితే జిల్లా కోసం తన సొంత ఆస్తులను సైతం వదులుకున్నారు. అయినా సరే అక్కడ కుల సమీకరణలతో బొత్స తన ప్రాబల్యాన్ని పెంచుకున్నారు. సంప్రదాయ రాజకీయాన్ని నమ్ముకున్న అశోక్ గజపతిరాజు అదే రీతిలో ముందుకు సాగారు. కానీ జిల్లాలో ప్రాబల్య సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బొత్స మాత్రం క్షేత్రస్థాయిలో తన పట్టును పెంచుకున్నారు. ఎప్పుడైతే అశోక్ గజపతిరాజు పక్కకు వెళ్లారో .. అప్పటినుంచి చంద్రబాబు మార్పు రాజకీయం ప్రారంభం అయింది. ముల్లును ముల్లుతోనే తీయాలి అన్న కోణంలో బొత్సకు అదే సామాజిక వర్గంతో చెక్ పెట్టడం ప్రారంభించారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి ఎనలేని ప్రాధాన్యమిచ్చారు. పార్టీ కార్యవర్గాలలో తూర్పు కాపుల ప్రాతినిధ్యం పెంచారు. బొత్సకు ధీటుగా ఒక సైన్యాన్ని తయారు చేసే పనిలో పడ్డారు.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే యువనేత కిమిడి నాగార్జునను పిలిపించుకున్నారు చంద్రబాబు, లోకేష్. బొత్స హవా కు బ్రేక్ వేయాలంటే దూకుడుగా వ్యవహరించాల్సిందేనంటూ తేల్చి చెప్పారు. అది మొదలు నాగార్జున గట్టిగానే బొత్స అండ్ కోకు సమాధానాలు చెబుతున్నారు. మరోవైపు యువనేత కొండపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. మరింత దూకుడు పెంచాలని ఆదేశించారు. తాజాగా తెలుగుదేశంలో విధానపరమైన నిర్ణయాల్లో అత్యున్నతంగా భావించే పొలిట్ బ్యూరోలో తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన గంటెడ శ్రీదేవికి చాన్స్ ఇచ్చారు. మరోవైపు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ను ప్రయోగిస్తున్నారు. కళా వెంకట్రావు సీనియర్ రెడ్డిని ఉపయోగించుకుంటున్నారు. ఆయన కుమారుడు రామ్ మల్లిక్ నాయుడును సైతం రంగంలోకి దించారు. ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే మాత్రం బొత్స ఫ్యామిలీకి దీటుగా ఒక సైన్యాన్ని తయారు చేస్తున్నారు చంద్రబాబు, లోకేష్. అయితే వీరి ధాటికి బొత్స ఫ్యామిలీ తోక ముడియక తప్పదు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కారుమూరికి లిక్కర్ లింక్స్...

ఏలూరు, ఏప్రిల్ 23, ఏపీ లిక్కర్ స్కామ్ డు మరో మాజీ మంత్రికి ఉచ్చు బిగుసుకుంటోంది. ఇప్పటికే సిట్ కారుమూరి ఇంటికి నోటీసులు అంటించగా..వాట్ నెక్స్ట్ అనేది ఉత్కంఠ రేపుతోంది.మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇప్పటికే పొలిటికల్‌గా యాక్టివ్‌గా లేరు. గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి ఆయన క్యాడర్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇది చాలన్నదట్లుగా లిక్కర్ స్కామ్ కేసు ఆయనకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టేలా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని..అందులో కారుమూరి కుటుంబం కీలక పాత్ర పోషించిందనేది ప్రధాన ఆరోపణ. కారుమూరి కుమారుడు సునీల్, కోడలు కీర్తి అకౌంట్ల నుంచి కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారట.అయితే ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు కారుమూరి వేసిన ఎత్తుగడ ఇప్పుడు ఆయన మెడకే చుట్టుకుందన్న ప్రచారం నడుస్తోంది. సిట్ విచారణాధికారికి ఏకంగా లంచం ఇచ్చేందుకు ప్రయత్నించి, కేసు నమోదయ్యేలా చేసుకున్నారన్న టాక్ వినిపిస్తోంది. అధికారులనే కొనేయొచ్చనే అతి విశ్వాసం ఇప్పుడు కారుమూరిని చిక్కుల్లో పడేసిందన్న చర్చ జరుగుతోంది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో లిక్కర్ రవాణా కాంట్రాక్టు, టెండర్లలో అక్రమాలపై కారుమూరి, ఆయన కుమారుడు సునీల్‌కు సిట్ నోటీసులు ఇచ్చింది. విజయవాడ కమిషనర్ ఆఫీస్‌లోని సిట్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని నివాసంలో వారు లేకపోవడంతో అధికారులు ఆ ఇంటి గోడకు నోటీసులు అంటించారు. మద్యం రవాణా చేసే కాంట్రాక్టులో రూ.200 కోట్ల నుంచి 400 కోట్ల వరకు దోచుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ గత నెలలో కేసు నమోదు చేసింది. అయితే జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న కారుమూరి పేరు లిక్కర్ స్కామ్ కేసులో తెరమీదకు రావడంతో..వైసీపీలో ఆందోళన కనిపిస్తోంది. అటు తణుకు వైసీపీ క్యాడర్ ఇదే సమయమని కారుమూరిపై ఉన్న అసంతృప్తిని బయటపెడుతున్నారట.ఒకప్పుడు తణుకు నియోజకవర్గంలో కారుమూరి మాటే శాసనం. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత సీన్ రివర్స్ అయింది. ఓటమి తర్వాత ఆయన నియోజకవర్గానికి దాదాపు దూరమయ్యారు. ప్రజల సమస్యల సంగతి దేవుడెరుగు..కనీసం క్యాడర్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీని కాపాడుకోవాల్సింది పోయి, తాను కేసుల నుంచి ఎలా బయటపడాలన్నదానిపైనే కారుమూరి ఫోకస్ పెట్టారని క్యాడర్ రగిలిపోతోందట.అధికారంలో ఉన్నప్పుడు తన అనుచరులకే ప్రాధాన్యం ఇచ్చారని, కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోలేదని ఇప్పుడు క్యాడర్ మండిపడుతోంది. ఆయనపై వస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పలేక పార్టీ నేతలు డిఫెన్స్‌లో పడ్డారని ఇన్‌సైడ్ టాక్. మరోవైపు అధికార కూటమి నేతలు ఈ అవకాశాన్ని అస్సలు వదులుకోవడం లేదు. ఇసుక, మద్యం అక్రమాలు అంటూ కారుమూరి టార్గెట్‌లో సోషల్ మీడియా పోస్టులతో హోరెత్తిస్తున్నారు.

## పిఠాపురం ఎపిసోడ్ లో కొత్త ట్విస్టులు

## రంగంలోకి దొరబాబు..

కాకినాడ, ఏప్రిల్ 23, ఏపీలో కూటమిలో భాగంగా పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన నేతగా పేరు తెచ్చుకున్న ఆయన..అప్పుడప్పుడు న్యూస్ ఇంట్రెస్టింగ్ సీన్స్‌కు తెరలేపుతున్నారట. జనసేనాని కోసం టికెట్ వదులుకోవడం వల్ల ఆయనకు ఓ రేంజ్‌లో ఎలివేషన్ వచ్చినా..ఆ తర్వాత పొలిటికల్ మైలేజ్ మాత్రం జీరో అన్నట్లు అయిపోందట. ఎమ్మెల్సీ అని..నామినేటెడ్ పోస్ట్ అని.. ఇలా ఎన్నో లీక్స్ వచ్చినా..ఇప్పటివరకు ఆయనకు ఏ పదవి దక్కలేదు. దీంతో అప్పుడప్పుడు ఆయనలోని అసంతృప్తిని క్యామియో రోల్‌లో చూపిస్తున్నారట.నిజానికి వర్మకు ఎలాంటి ప్రోటోకాల్ లేదు. పిఠాపురంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటున్నారు. అక్కడే ఏదో ఒక టాపిక్‌ను ఎత్తుకుని..ఇదేం పద్దతి అంటూ అధికారులపై ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే ఓసారి ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటోను చిన్నగా వేశారని అధికారులపై ఆయన సీరియస్ అవడం పొలిటికల్ హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి పిఠాపురం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఫ్లెక్సీలో సీఎం ఫోటో లేదంటూ రాద్ధాంతం చేశారు.అయితే ఇప్పటికి రెండుసార్లు సీఎం చంద్రబాబు ఫోటో కోసమే వర్మ గళం వినిపిస్తున్నట్లు పైకి ప్రచారం జరుగుతున్నా ఆయన మాటల వెనుక మర్మమేంటన్నది ఎవరికి అంతుచిక్కట్లేదట. సీటు త్యాగం చేసినా..తనకు ఏ పదవి రాలేదనే ఫ్రస్టేషన్‌లో ఉన్న వర్మ..తన అసంతృప్తిని మరో రూపంలో బయటపెడుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కక్కలేక మింగలేక అన్నట్లుగా తన ఆవేదనను నిరసనగా మార్చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది.ఇక వర్మ బాధ ఒకటి అయితే..జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కథ మరోలా ఉందట. 2004లోనే ఆయన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే. ఆ తర్వాత 2019లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పట్లో జగన్ దగ్గర ఆయన మాట బాగా చెల్లుబాటయ్యేదన్న టాక్ ఉంది. ఆ తర్వాత 2019లో వంగా గీతకు వైసీపీకి టికెట్ ఇవ్వగా.. ఆమె గెలుపు కోసం పనిచేసినా విజయం దక్కలేదు. 2024 ఆగస్ట్‌లో పెండెం దొరబాబు జనసేనలో చేరిపోయారు. ఆయన కూడా టూ టైమ్స్ ఎమ్మెల్యే, పైగా సీనియర్ లీడర్..ఈ నేపథ్యంలో తనకు కూడా ఏ పదవి లేకపోవడం ఆయన మదిని తొలిచేస్తుందట. అందుకే వర్మకేనా ఎలివేషన్..పిఠాపురంలో తాను కూడా ఉన్నానంటూ ఇది దొరబాబు సవాల్ అంటూ రెచ్చిపోతున్నారట.

ఈ క్రమంలోనే ఏకంగా వర్మను టార్గెట్ చేసి పవన్ మదిలో చోటు కోసం ఆరాట పడుతున్నారటదొరబాబు పిఠాపురంలో వైసీపీ కోవర్టు అని వర్మ అంటుంటే..వర్మ చీకటి బాగోతాలు అంటూ దొరబాబు రచ్చకు తెరలేపారట. అయితే ఈ ఇద్దరిది సీరియస్ ఫైట్ కాదని..ఏదో ఒక బెర్త్ కోసమే రచ్చ చేస్తున్నారని పిఠాపురం పబ్లిక్‌లో చర్చ జరుగుతోందట. వర్మ త్యాగానికి ఏదో ఒక పదవి దక్కితే బాగుండనే చర్చ అందరిలో ఉన్నా..దొరబాబు ఎపిసోడ్‌పై జనంలో డిఫరెంట్ ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయట.రాజకీయ నాయకులు ఏదీ డైరెక్ట్‌గా చెప్పరు. తన మీద ఒక్క అవినీతి అక్రమాల ఆరోపణలు రుజువు చేసినా రాజకీయ సన్యాసం స్వీకరిస్తాను అని దొరబాబు మీడియా ఎదుట సవాల్ చేశారు. తన మీద ఆరోపణలు చేసిన వారు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పిఠాపురంలో ఒక్క విషయంలో కూడా తాను అవినీతి చేయలేందని ఆయన అన్నారు. తనది మచ్చ లేని జీవితం అన్నారు. తాను నిజానికి రాజకీయాల నుంచి తప్పుకోవాలనే అనుకున్నానని అయితే పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో జనసేనలో చేరాను అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనను మంచి మెజారిటీతో గెలిపిస్తామని ఆయన చెప్పారు. అంతే కాదు వర్మ అండ్ కో చేస్తున్న ఆరోపణల మీద తాను పూర్తి వివరణ ఇస్తాను అని అదే విధంగా వారి విషయంలో కూడా పూర్తి గుట్టు విప్పుతాను అని స్పష్టం చేశారు. అయితే ఒకే పార్టీలో ఉంటూ ఒకరి గుట్టు మరొకరు విప్పుకుంటామని చెప్పడంతో కూటమిలో అలజడి రేగుతోంది. వర్మ అయితే దొరబాబు స్కాములను బయట పెడతామని అంటున్నారు. ఆయనకు జనసేనతో సంబంధం లేదని కేవలం తాను చేసిన అవినీతిని కప్పుపుచ్చుకోవడానికే ఆ పార్టీలో చేరారు అని వర్మ విమర్శించారు. అదే విధంగా వర్మ గుట్టు తన దగ్గర ఉందని దొరబాబు అంటున్నారు. ఇలా ఇద్దరూ మీడియాకు ఎక్కడంతో పార్టీ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ విధంగా కీలక నేతలు మాజీ ఎమ్మెల్యేలు వీధిన పడితే పోయేది కూటమి పరువే అని అంటున్నారు.పొలిటికల్ లీడర్ల మాటల వెనుక మర్మం వేరులే అన్న ఒపీనియన్ ఉండనే ఉంది. ఇప్పుడు ఈ ఇద్దరి నేతల విమర్శలు, ప్రతి విమర్శల వెనుక పకడ్బందీ స్కెచ్ ఉందట. బాబు మదిలో చోటును పదిలం చేసుకునే ప్రయత్నంలో వర్మ..జనసేనాని మెప్పుకోసం దొరబాబు..రాజకీయాన్ని రక్తి కట్టిస్తున్నారట. ఇలా ఆ ఇద్దరి అసంతృప్తికి, ఆవేదనకు కారణం వేరైనా..కంటెంట్ మాత్రం బాగుందన్న డిస్కషన్ నడుస్తోంది.

## పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తు మేర నిర్మించేందుకు సమ్మతి తెలిపింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) తొలిసారిగా స్పష్టమైన ప్రకటన చేసింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు గత నెల 25న ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు పీపీఏ వెబ్ సైట్ లో పోలవరం ఎత్తు కేవలం 41.15 మీటర్లుగానే చూపేవారు. 115 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు ఆ వెబ్ సైట్ లో ఉండేది అయితే తాజాగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ వెబ్ సైట్ లో ప్రాజెక్టు వివరాల్లో పూర్తిగా మార్పులు చేశారు. ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లుగా చూపడమే కాకుండా, గరిష్ట నిల్వ 194.60 టీఎంసీలుగా పేర్కొన్నారు. దీంతో పోలవరం ప్రాజెక్టు రెండో దశ చేపట్టేందుకు కేంద్రం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తు ఉన్న ప్రాజెక్టును 45.72 మీటర్లకు పెంచాలంటే కేంద్రం తరఫున పలు కార్యక్రమాలు చేయాల్సివుంటుందని చెబుతున్నారు. కేంద్ర అటవీ పర్యావరణ అనుమతులు, స్టాప్ వర్క్ ఆర్డర్ ఎత్తివేత వంటి చర్యలు తీసుకోవాల్సివుంటుందని చెబుతున్నారు. గరిష్ట కాంటూరు 45.72 మీటర్లు ఎత్తు పెంచితే ప్రాజెక్టు రూపురేఖలు మారిపోనున్నాయని అంటున్నారు. ప్రస్తుతం పోలవరం మొదటి దశ పనులు చివరికి చేరుకున్నాయని అంటున్నారు. వచ్చే ఏడాది జూన్ లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ముందుగానే ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో కేంద్రం రెండో దశ పనుల విస్తరణపై దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు. కాగా, 45.72 మీటర్ల ఎత్తుతో 194.6 టీఎంసీల చొప్పున రెండు దఫాలుగా నీటిని నిల్వ చేసుకోవచ్చునని అంటున్నారు. అంటే ప్రాజెక్టు ద్వారా మొత్తం 389.2 టీఎంసీల నీరు రాష్ట్ర అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.గరిష్ట కాంటూరు కూడా పూర్తయితే గోదావరి డెల్టాలో మొత్తం 10.13 లక్షల ఎకరాలు, 13 లక్షల కృష్ణా డెల్టాకు పుష్కలంగా సాగునీరు అందుతుందని అంచనా వేస్తున్నారు. అదేవిధంగా కృష్ణా బేసిన్ లో 80 టీఎంసీలు నీటిని సరఫరా చేస్తారని, ఇందులో 23.44 టీఎంసీలు పారిశ్రామిక అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడతాయని చెబుతున్నారు. అదేవిధంగా మొత్తం 28.5 లక్షల మందికి సాగునీటి సమస్య తీరుతుందని, 960 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని చెబుతున్నారు. ఇక పోలవరం ప్రాజెక్టు రెండో దశకు ప్రభుత్వం సిద్ధమైతే భూ సేకరణకు భారీగా వెచ్చించాల్సివుంటుందని అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన కట్టడాల్లో ఎలాంటి మార్పు ఉండదని, కానీ, నిర్వాసితులకు పరిహారం, సహాయ పునరావాసాల కోసం రూ.28,561 కోట్లు అవసరం అవుతాయని లెక్క గడుతున్నారు. రెండో దశకు 80 వేల ఎకరాలు సేకరించాల్సివుంటుందని, మొత్తం 8 రెవెన్యూ మండలాల్లో 222 రెవెన్యూ గ్రామాలు ముంపునకు గురవుతాయని చెబుతున్నారు.

# డిప్యుటేషన్ల ప్రభావం.. విద్యా లక్ష్యాలకు విఘాతం..

## ఉన్న చోటుకే పోస్టింగులు

## బోధన లేక విద్యార్థుల అవస్థలు..!

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మరోసారి ప్రజా చర్చకు దారితీస్తోంది. చేరికల పెంపు, డ్రాప్‌ఔట్ తగ్గింపు వంటి లక్ష్యాలతో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఒకవైపు ఆశలు రేకెత్తిస్తుంటే, మరోవైపు పాఠశాలల్లో పెరుగుతున్న టీచర్ల కొరత, అసమాన కేటాయింపులు, డిప్యూటేషన్ దుర్వినియోగం వంటి సమస్యలు ఆ లక్ష్యాలనే ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. విద్యార్థిని పాఠశాల గడప దాటించడం ఒక అడుగు మాత్రమే..అతనికి నాణ్యమైన బోధన అందేలా చేయడం అసలు బాధ్యత. ఈ విరుద్ధ దృశ్యం, విద్యా విధానాల రూపకల్పనకంటే వాటి సమర్థవంతమైన అమలే కీలకమని మరోసారి స్పష్టం చేస్తోంది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, పాఠశాల విద్యా వ్యవస్థలో కనిపిస్తున్న వాస్తవ పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 13 వందలకు పైగా పాఠశాలల్లో ఒక్క టీచర్ కూడా లేకపోవడం సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. మరోవైపు 6 వేల 3వందలకు పైగా పాఠశాలలు ఒక్క టీచర్‌తోనే నడుస్తుండటం, దాదాపు 8 వేల 8 వందల పాఠశాలలు కేవలం ఇద్దరు టీచర్లతో కొనసాగుతుండటం పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉందో చూపిస్తోంది. కనీసం 3 వేల పాఠశాలల్లో స్పష్టమైన టీచర్ల కొరత ఉండగా, సుమారు 4 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా చూస్తే, 10 వేలకు పైగా పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ఈ గణాంకాలే ప్రభుత్వ హామీలకు, వాస్తవానికి మధ్య ఉన్న అంతరాన్ని బహిర్గతం చేస్తున్నాయి.ఈ పరిస్థితుల కారణంగా దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు విద్యాపరంగా నష్టపోతున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కూడా పెద్ద సంఖ్యలో టీచర్లు డిప్యూటేషన్‌పై ఉండటం మరింత ఆందోళనకరం. 2023 నుంచి ఇప్పటివరకు సుమారు 15 వందల నుంచి 4 వేల మంది టీచర్లు డిప్యూటేషన్‌పై ఉన్నారని అంచనా. ఒకవైపు టీచర్లు లేని పాఠశాలలు ఉండగా, మరోవైపు అవసరం లేని చోట్లకు టీచర్లను డిప్యూటేషన్‌పై పంపించడం స్పష్టమైన పరిపాలనా లోపమేనని చెప్పాల్సి వస్తోంది.సమస్య కేవలం టీచర్ల కొరతలో మాత్రమే లేదు; వారిని సరైన విధంగా కేటాయించకపోవడమే అసలు మూల కారణం. కొన్ని పాఠశాలల్లో టీచర్లు అవసరానికి మించి ఉండగా, మరికొన్ని పాఠశాలలు కనీస సిబ్బంది లేక నడవడం విచారకరం. ఒకచోట అధికం, మరోచోట కొరత..ఈ అసమాన పరిస్థితి విద్యా వ్యవస్థలో సమతుల్యత లేకపోవడాన్ని బలంగా నిరూపిస్తోంది. దీనిని సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

అయితే డిప్యూటేషన్ అనే తాత్కాలిక మార్గాన్ని అధికంగా ఉపయోగించడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకకుండా, మరింత జటిలం చేస్తోందిడిప్యూటేషన్ వ్యవస్థపై వస్తున్న విమర్శలు కూడా తక్కువేమీ లేవు. ఉన్నతాధికారులతో పరిచయాలు, రాజకీయ పలుకుబడి ఆధారంగా కొంతమంది టీచర్లు తమకు అనుకూలమైన పట్టణ ప్రాంతాలకు వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత సౌకర్యాలు, పిల్లల విద్య, సులభమైన జీవనశైలి కోసం డిప్యూటేషన్‌ను వినియోగించడం సాధారణ ధోరణిగా మారింది. ఈ ప్రక్రియలో నిజాయితీ, పారదర్శకత లేకపోవడం, సందేహాస్పదంగా మారడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. ముడుపుల




ఆరోపణలు వినిపించడం ఈ వ్యవస్థపై నమ్మకాన్ని మరింత దెబ్బతీస్తోంది.డిప్యూటేషన్ వల్ల అసలు నష్టం విద్యార్థులకే జరుగుతోంది. ఒక పాఠశాల నుంచి టీచర్‌ను పంపిస్తే తరలిస్తే, అక్కడి పిల్లలు చదువులో వెనుకబడిపోవడం జరుగుతోంది.

మరోవైపు ఇప్పటికే టీచర్లు సరిపడా ఉన్న పాఠశాలలకు అదనంగా పంపించడం వల్ల, ఆ సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగం కాకుండా ఉండిపోతున్నారు. అంటే ఒకచోట తీవ్ర కొరత, మరోచోట వృథా..ఇది లోప భూయిష్టమైన పరిపాలనకు నిదర్శనం. మానవ వనరులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించకపోవడం విద్యా వ్యవస్థకు పెద్ద లోపంగా మారుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఒకే టీచర్‌తో బహుళ తరగతులను నిర్వహించాల్సిన పరిస్థితి సర్వ సాధారణమవుతోంది. సబ్జెక్ట్ టీచర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే విద్యపై పట్టు కోల్పోతున్నారు. దీని ప్రభావం క్రమంగా పెరిగి విద్యా నాణ్యతను దెబ్బతీస్తోంది. డ్రాప్‌ఔట్ సమస్య మళ్లీ తలెత్తే ప్రమాదం కనిపిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం విద్యార్థుల చేరికలను పెంచేందుకు కృషి చేస్తుండగా, మరోవైపు టీచర్ల సరైన కేటాయింపు లేకపోవడం వల్ల అదే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది.డిప్యూటేషన్ సమస్యను తాత్కాలిక పరిష్కారంగా కొనసాగించడం ఇక సాధ్యం కాదు. ఇది నియంత్రణ లేకుండా సాగితే, విద్యా వ్యవస్థలోని అసలు బలాన్ని దెబ్బతీసే శాశ్వత లోపంగా మారుతుంది. అందుకే ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలి..అవసరం లేని డిప్యూటేషన్లను రద్దు చేయడం, టీచర్లను బోధనకే పరిమితం చేయడం, ఖాళీలను వేగంగా భర్తీ చేయడం అత్యవసరం. అధికారులు ఈ వ్యవస్థను బాధ్యతగా పర్యవేక్షించాలి. టీచర్లు కూడా తమ ప్రాథమిక విధిని గుర్తించి తరగతి గదికి ప్రాధాన్యం ఇవ్వాలి. చివరగా ఒక విషయం స్పష్టం.. పాఠశాలలో టీచర్ లేకపోవడం అంటే ఖాళీ తరగతి మాత్రమే కాదు, అది నేరుగా విద్యార్థి భవిష్యత్తును ప్రభావితం చేసే తీవ్రమైన లోటు. ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే, కలిగే నష్టం తిరిగి సరిచేయలేనిది అవుతుంది.

## టీసీఎస్ నాసిక్ లో కొత్త కోణం

మహారాష్ట్ర, ఏప్రిల్ 23, (న్యూస్ పల్స్) : మహారాష్ట్ర, నాసిక్ టీసీఎస్ కార్యాలయంలో మత మార్పిడి ఒత్తిళ్లు, లైంగిక వేధింపుల కేసులో భయానక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లోతుగా దర్యాప్తు చేస్తున్న కొద్దీ నిందితులు బాధితుల పట్ల ఎంత దారుణంగా ప్రవర్తించారో వెలుగులోకి వస్తోంది. బాధితురాళ్లు పోలీసుల విచారణలో తాము ఎదుర్కొన్న దారుణాలను వెల్లడిస్తున్నారు. నిందితులు హిందూ మతంతో పాటు, హిందూ దేవుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడమే కాక.. తమతో కూడా అసభ్యకరంగా ప్రవర్తించేవారని బాధితులు వెల్లడించారు. అంతేకాక తమను బురఖా ధరించాలని ఒత్తిడి చేసేవారని తెలిపారు.పోయిన సంవత్సరం వివాహం చేసుకొని టీసీఎస్‌లో చేరిన ఓ బాధితురాలు తన వాంగ్మూలంలో పేర్కొన్న విషయాలు.. అక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో కళ్లకు కడుతున్నాయి. ట్రైనింగ్ సమయంలో షారుక్ ఖురేషి అనే ట్రైనింగ్ లీడర్‌తో పాటు మరో డిపార్ట్‌మెంట్‌కు చెందిన రజా మేమన్ అనే వ్యక్తి ఇద్దరూ కలిసి తనతో అసభ్యంగా మాట్లాడేవారని.. తన శరీరం గురించి, వైవాహిక జీవితం గురించి ఇబ్బందికర వ్యాఖ్యలు చేసేవారని బాధితురాలు వెల్లడించింది.ఆఫీసులో మాత్రమే కాక క్యాంటీన్‌లో కూడా తన పక్కనే కూర్చొని అసభ్యకరంగా తాకేవారని.. తనలాంటి వారంతా బురఖా ధరించకపోవడం వల్లే అత్యాచారాలు జరుగుతున్నాయని తనను విమర్శించేవారని వెల్లడించింది. అంతటితో ఆగక.. తనను కూడా బురఖా ధరించాలని ఒత్తిడి చేసేవారని చెప్పుకొచ్చింది. ఉగాది (గుడి పడ్వా) రోజు చీర కట్టుకుని ఆఫీసుకు వచ్చినప్పుడు తనను బలవంతంగా కౌగిలించుకొనే ప్రయత్నం చేశారని కన్నీటిపర్యంతం అయ్యింది.దిలా ఉంటే ఈ కేసులో కీలక నిందితురాలిగా ఉన్న నీదా ఖాన్ అనే ఉద్యోగిని తాను 2 నెలల గర్భిణిని అని.. ఈ కారణంతో తనకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముందస్తు బెయిల్ కి దరఖాస్తు చేసింది. కానీ నాసిక్ సెషన్స్ కోర్టు ఆమెకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ కేసు కార్పొరేట్ వరల్డ్‌లో సంచలనంగా నిలిచింది

## పహల్గమ్ దాడిలో విస్తుపోయే నిజాలు

శ్రీనగర్, ఏప్రిల్ 23, పహల్గామ్‌లో దాడికి ప్లాన్ చేసిన ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు దేశంలోకి చొరబడ్డాక.. వారికి ఇద్దరు స్థానికులు ఆశ్రయం కల్పించినట్టు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. వాళ్లు వచ్చిన సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా వారి వివరాలను గోప్యంగా ఉంచారని అధికారులు తాజాగా తెలుసుకున్నారు. వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచేందుకు సదరు స్థానికులు రూ.3 వేలు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. కేవలం రూ.3వేలకు కక్కుర్తి పడి 26 మంది ప్రాణాలను ముష్కరుల చేతిలో పెట్టారని తెలియడంతో స్థానిక ప్రజలు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా పహల్గామ్ దాడి వార్షికోత్సవం సందర్భంగా మరోసారి ఉగ్రవాదులు విష ప్రచారం మొదలుపెట్టారు. జైషే మహమ్మద్ కమాండర్ అబ్దుల్ రవూఫ్‌కు సంబంధించిన ఒక ఆడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో జిహాద్‌లో చేరండి అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు మరింత అప్రమత్తమయ్యాయి.అయితే, ఈ ఘటనలో అత్యంత బాధాకరం ఏమిటంటే.. ఒక సంవత్సరం గడిచినా బాధిత కుటుంబాలు ఇప్పటికీ ఆ మానసిక వేదన నుంచి బయటపడలేకపోవడం. ప్రియమైన వారిని కోల్పోయిన ఆ కుటుంబాల జీవితాలు పూర్తిగా మారిపోయాయి. కొందరు చిన్న పిల్లలు తండ్రిని కోల్పోయారు. కొందరు మహిళలు జీవిత భాగస్వామిని కోల్పోయారు. వృద్ధ తల్లిదండ్రులు తమ కుమారులను కోల్పోయి ఒంటరితనంలో జీవిస్తున్నారు.పహల్గామ్ ప్రజల జీవితాల్లో కూడా ఈ దాడి మానసిక గాయాలను మిగిల్చింది. గతంలో సందడిగా ఉన్న వీధులు ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. పర్యాటకుల రద్దీ తగ్గడంతో స్థానిక వ్యాపారులు తీవ్ర నష్టాలు చవిచూశారు. కొంతమంది యువకులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. ఒక ఉగ్రదాడి కేవలం ప్రాణ నష్టానికే పరిమితం కాకుండా, మొత్తం సమాజాన్ని ఎలా దెబ్బతీస్తుందో పహల్గామ్ ఉదాహరణగా నిలిచింది.దేశవ్యాప్తంగా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ప్రపంచ దేశాలు కూడా ఈ దాడిని ఖండించాయి. అమాయకులపై ఇలాంటి దాడులు మానవత్వానికి మచ్చ అని అంతర్జాతీయ వర్గాలు తెలిపాయి. భారత్ తీసుకున్న కఠిన చర్యలు దేశ భద్రతపై ఉన్న నిబద్ధతను ప్రపంచానికి చాటిచెప్పాయి. ప్రధాని మోదీ చేసిన నివాళి సందేశం ఈ సందర్భంగా దేశ ప్రజల్లో భావోద్వేగాన్ని రేకెత్తించింది. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్న స్పష్టమైన సంకేతాన్ని ఆయన మరోసారి ఇచ్చారు. దేశం మొత్తం బాధిత కుటుంబాల వెంట ఉందన్న సందేశం వారికి కొంతమేర ధైర్యాన్ని ఇచ్చింది.పహల్గామ్ దాడి మనకు ఒక కఠినమైన నిజాన్ని గుర్తుచేస్తోంది. ప్రకృతి అందాల మధ్య కూడా భద్రత ఎంత ముఖ్యమో, ఉగ్రవాదం ఎంత దారుణమైనదో ఈ ఘటన స్పష్టం చేసింది. ప్రాణాలు కోల్పోయిన 26 మంది అమాయకుల జ్ఞాపకాన్ని దేశం ఎప్పటికీ మర్చిపోలేదు. వారి కుటుంబాల బాధను మాటల్లో చెప్పలేం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం అంతా ఒక్కటిగా నిలబడదాం

## మాజీ సైనికుడి మద్యం వ్యాపారం గుట్టురట్టు!

హైదరాబాద్, ఏప్రిల్ 22, హైదరాబాద్‌కు చెందిన ఓ సైనిక ఉద్యోగి వివిధ ఆర్మీ క్యాంటీన్ల నుంచి మద్యం తీసుకొచ్చి అమ్ముతున్న గుట్టు బయటపడింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చేపట్టిన ఆపరేషన్‌లో అతని వద్ద ఉన్న 10 లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యాన్ని అర్మీ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు తీసుకొచ్చి సిటీలో అధిక ధరకు అమ్ముతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాపారం చేస్తున్న వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం అధికారులు గాలిస్తున్నారు. అధికారుల చెప్పిన వివరాలు ప్రకారం ప్రీమియం మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సీసాలను బెంగళూరు, హర్యానాలోని ఆర్మీ క్యాంటీన్ల నుంచి తీసుకొచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఆర్మీ క్యాంటీన్ల నుంచి తీసుకొచ్చి బాటిళ్లు ఆయా వ్యక్తులు మాత్రమే వినియోగించడానికి అనుమతి ఉంది. కానీ ఈ సీరాలను వేరే వ్యక్తులకు అమ్మడానికి లేదు. కానీ సదరు వ్యక్తి విక్రయించినట్టు గుర్తించారు.ఈ కేసులో దొడ్ల సురేష్ రెడ్డి అనే వ్యక్తి ప్రధాన నిందితుడిగా గుర్తించారు. ఆర్మీ నుంచి రిటైర్ అయిన తర్వాత ఈ పని చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్‌ను నడపడానికి అతను తన సైనిక సంబంధాలను ఉపయోగించుకుంటున్నాడని, చాలా కాలంగా ఈ అక్రమ వ్యాపారంలో పాలుపంచుకున్నట్టు దర్యాప్తులో తేలింది. పక్కా సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. జీవన్ కిరణ్ సుభాష్ చందర్ అఖిల్‌తో కలిసిన ఎక్సైజ్ శాఖ టీం ఈ ఆపరేషన్ చేపట్టింది. హస్తినాపురంలోని శ్రీరమణ కాలనీ ఫేజ్ టూలో ఉన్న ఒక ఇంటిపై దాడి చేసిందీ టీం. ఈ దాడిలో భారీ సంఖ్యలో మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన విషయం కాదని, దీని వెనుక ఒక ఆర్గనైజ్డ్ నెట్‌వర్క్ ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ అక్రమ సరఫరా చైన్‌లో ఇంకా ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది. వారి వివరాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటన డిఫెన్స్ క్యాంటీన్‌లో జరుగుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇలాంటి కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. వారు దొరికిన తర్వాత మరిన్ని వివరాలు ఈ కేసులో వెలుగు చూసే అవకాశం ఉందని అంటున్నారు.

## మిధాని డిపోలో కొనసాగుతున్న సమ్మె

హైదరాబాద్ మిదాని డిపో వద్ద పోలీసుల బందోబస్తు మధ్య రెండో రోజు ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది. కార్మికులు డిపో ముందు నిరసన చేపట్టారు. ప్రైవేటు డ్రైవర్లతో వివిధ రూట్లలో 6 బస్సుల తరలించడంతో పోలీసుల తీరుపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయమైన డిమాండ్లు తీర్చాలని నినాదాలు చేసారు. డిపో వద్ద భారీగా బలగాలు మోహరించాయి. ఓ వైపు పోలీసులు...మరోవైపు ఆర్టీసీ కార్మికుల నిరసనతో పరిసర ప్రాంతాలు హోరెత్తుతున్నాయి. నిరసన చేస్తున్న కార్మికులను అదుపులోకి తీసుకొని పీఎస్ కు తరలించారు.

## ఆర్టీసీ ఉద్యోగిపై కేసు నమోదు

మహబూబాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసులు అత్యుత్సాహం చూపించారు. మహబూబాబాద్, తొర్రూరు డిపోల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు అయింది. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేసారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు.

## సూర్యాపేటలో రెండవ రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె

సూర్యాపేట జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజు కొనసాగింది. సూర్యాపేట డిపో ఎదుట పోలీసులకు, కార్మికులకు మధ్య వాగ్వాదం జరిగింది. తాము సమ్మెలో ఉండగా బస్సులు బయటకి ఎలా పంపిస్తారంటూ పోలీసులపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## ఆర్టీసీ కార్మికుడిపై చేయి చేసుకున్న డీఎస్పీ

వికారాబాద్ జిల్లా పరిగిలో ఆర్టీసీ కార్మికులపై డీఎస్పీ చెయ్యి చేసుకోవడం వివాదంగా మారింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆర్టీసీ కార్మికుల మధ్య తోపులాట జరిగింది. ప్రైవేటు వ్యక్తులతో బస్సులు తరలిస్తుంటే ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. భారీగా మోహరించి.. వారిని నిలువరించే ప్రయత్నం పోలీసులు చేసారు ఆర్టీసీ కార్మికులు వినకపోవడంతో వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేసారు. ఈ క్రమంలో ఆర్టీసీ కార్మికుల పై డీఎస్పీ దాడికి దిగారు. డీఎస్పీ శ్రీనివాస్ పక్కనే ఉన్న ఓ బాలుడిని కూడా గట్టిగా కొట్టారు.

## తమిళ పాలిటిక్స్ లోకి రోజా



చెన్నై, ఏప్రిల్ 243, (న్యూస్ పల్స్) తమిళనాడు ఎన్నికలు పతాక స్థాయికి చేరాయి. ప్రచార పర్వం ముగిసింది. తెలుగు నేతల తాకిడి ఎక్కువగా ఉంది. టిడిపి అధినేత చంద్రబాబు తో పాటు ఆ పార్టీ నేతలు ఎన్డీఏ కూటమికి మద్దతుగా ప్రచారం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీమంత్రి రోజా ఒక్కరే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె డిఎంకె తరపున ప్రచారం చేశారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా పంపిందా? లేకుంటే రోజా సొంతంగా వెళ్లారో తెలియడం లేదు. కానీ తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రోజా ఏపీ సీఎం చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఎందుకంటే అక్కడ ఎన్నికల్లో డిఎంకె వ్యతిరేక కూటమికి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు చంద్రబాబు. అయితే రోజా పక్కా రాజకీయ వ్యూహంతోనే తమిళనాడు రాజకీయాల వైపు వెళ్లినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక చర్చ బలంగా నడుస్తోంది. ఒకవేళ డీఎంకే గెలిస్తే రోజాకు కీలక పదవి ఇచ్చేందుకు స్టాలిన్ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. తెలుగు రాజకీయాలకు గుడ్ బై చెప్పి రోజా తమిళ రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న ఆలోచనతోనే ఈ ప్రచారానికి దిగినట్లు తెలుస్తోంది.తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు బుల్లితెరలో కూడా రోజాకు( అవకాశాలు సన్నగిల్లాయి. ఈ పరిస్థితుల్లో ఏపీలో ఉండడం కంటే తమిళనాడు వైపు వెళ్లిపోవడమే మేలన్న నిర్ణయానికి వచ్చారు రోజా. ప్రస్తుతం ఏపీలో ఆమెకు వ్యతిరేకత ఎక్కువైంది. పైగా వివాదాస్పద ముద్రతో తన కెరీర్ పరంగా కూడా ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయి. గతంలో బుల్లితెర హోస్టుగా వ్యవహరించిన ఆమెకు మరోసారి ఛాన్స్ ఇచ్చేందుకు టీవీ ఛానల్ యాజమాన్యాలు కూడా వెనుకడుగు వేస్తున్నాయి. ఇంకోవైపు రాజకీయంగా కూడా పెద్దగా కలిసి రావడం లేదు. ముఖ్యంగా తన సొంత నియోజకవర్గ నగిరిలో ఏమంత పరిస్థితి బాగాలేదు. అక్కడ అభ్యర్థిని మార్చే పరిస్థితిలో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి వేరే పార్టీలో చేరుతామన్న కుదిరే పని కాదు. ఈ పరిస్థితుల్లో గౌరవంగా తెలుగు రాజకీయాల నుంచి తప్పుకోవడమే మేలన్న నిర్ణయానికి ఆమె వచ్చినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే కూటమి మరోసారి అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. అందుకే రోజా తనంతట తానుగా డీఎంకేకు మద్దతుగా ప్రచారం చేసేందుకు ముందుకు వచ్చారట. ముఖ్యమంత్రి స్టాలిన్ తో రోజాకు మంచి సంబంధాలే ఉన్నాయి. ఆయనను సోదరుడిగా పరిగణిస్తారు రోజా. అందుకే డీఎంకే గెలిస్తే కీలక నామినేటెడ్ పదవి కట్టబెట్టే ఆలోచనతో స్టాలిన్ ఉన్నారు. డీఎంకే గెలిచిన మరుక్షణం రోజా తమిళనాడు పై ఫుల్ ఫోకస్ పెడతారు. ఇప్పటికే అక్కడ ఆమెకు సినీ గ్లామర్ ఉంది. అందుకే అక్కడ బుల్లితెరపై కూడా అవకాశాలు వస్తాయి. డీఎంకే అధికార ప్రతినిధి హోదాతో పాటు కీలక నామినేటెడ్ పదవి ఆమెకు దక్కే ఛాన్స్ అయితే కనిపిస్తోంది. ఏదైనా తమిళనాడు ఎన్నికల ఫలితాలు వచ్చాక రోజా సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఆటో డెబిట్ చేయాలంటే 24 గంటల ముందే సమాచారం

ముంబై, ఏప్రిల్ 243, (న్యూస్ పల్స్) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) బ్యాంకింగ్ కస్టమర్ల కోసం మరికొన్ని కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇక నుంచి బ్యాంకులు ఎలా పడితే అలా మీ అకౌంట్ నుంచి మనీ ఆటోడెబిట్ చేసుకోవడానికి వీల్లేదు. కస్టమర్ల భద్రత కోసం ఆర్బీఐ కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఇక నుంచి ఆటో డెబిట్ చేయాలంటే కస్టమర్‌కు తప్పనిసరిగా 24 గంటల ముందు ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఎంత కట్ చేస్తు?న్నారు..? దానికి గల కారణాన్ని తెలపాల్సి ఉంటుంది. ఓటీటీ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం, కారు లోన్ ఈఎంఐ, హోమ్ లోన్ వంటి వాటన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. బ్యాంకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా ఆటో డెబిట్ చేసుకుంటే కస్టమర్లు ఫిర్యాదు చేయవచ్చు.ఆటో డెబిట్ చేసుకోవాలనుకుంటే 24 గంటల ముందు బ్యాంకులు మీకు నోటిఫికేషన్ పంపుతాయి. దీని వల్ల ఈఎంఐకు అవసరమైన డబ్బులను మీరు అకౌంట్లో ఉంచుకుంటారు. దీని వల్ల మీరు లేట్ ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక ఒకవేళ ఆటో డెబిట్ తప్పు అని భావిస్తే మీరు బ్యాంక్ పంపించే నోటిఫికేషన్ ద్వారా రద్దు చేసుకోవచ్చు. బ్యాంకులు ఇక నుంచి ఇష్టానుసారం కస్టమర్‌కు ముందుగానే సమాచారం ఇవ్వకుండా డబ్బులు ఆటో డెబిట్ చేసుకోకూడదు. ముందుగా మీ అనుమతి, మీకు సమాచారం ఇచ్చాకే ఆటో డెబిట్ చేసుకోవాలి. ముందుగానే వచ్చే మెస్సేజ్ ద్వారా వివరాలు ఏదైనా తప్పు ఉంటే బ్యాంకును సంప్రదించవచ్చు. అమౌంట్ తప్పుగా ఉంటే సవరించుకోవచ్చుఒకవేళ 24 గంటల ముందే బ్యాంకులు మీకు ఆటో డెబిట్‌కు సంబంధించి సమాచారం ఇవ్వకపోతే ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చు. ఇక వినియోగదారుడి సమ్మతి లేకుండా ఒక్క రూపాయి కూడా బదిలీ చేసుకునే హక్కు బ్యాంకులకు లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. దీనికి సంబంధించి బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అన్ని బ్యాంకులు దీనిని తప్పనిసరిగా పాటించాలని ఆర్బీఐ కొత్త నిబంధనల్లో పేర్కొంది. చాలామంది ఈఎంఐల గురించి మర్చిపోతారు. దీని వల్ల ఈఎంఐ సమయానికి అకౌంట్‌లో డబ్బులు లేకపోతే బ్యాంకులు బౌన్స్ ఛార్జీలు విధిస్తూ ఉంటాయి. ఇక నుంచి అలాంటి ఛార్జీలు మీకు ఉండవు. బ్యాంకులు ముందే సమాచారం ఇవ్వడం వల్ల మీ అకౌంట్లలో ఆ టైమ్‌కి డబ్బులు ఉంచుకుంటారు. బౌన్స్ ఛార్జీలను బ్యాంకులు భారీగా వసూలు చేస్తున్నాయి. దీనికి ఇప్పటినుంచి చెక్ పడనుందని చెప్పవచ్చు.

# ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు సెలవులు

విజయవాడ, ఏప్రిల్ 22,ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ స్కూల్ విద్యార్థులకు శుభవార్త అందించింది. రాష్ట్రంలోని స్కూళ్లకు ఈ నెల 24వ తేదీ నుండి వేసవి సెలవులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. అకడమిక్ కేలండర్ ప్రకారం వెల్లడించిన ఈ సెలవులు పూర్తయిన అనంతరం జూన్ 12న స్కూల్స్ రీఓపెన్ చేయనున్నారు. సెలవుల సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. చెరువులు, బావులు, కాలువల వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జిల్లా విద్యాధికారులకు విద్యాశాఖ పలు కీలక సూచనలు జారీ చేసింది.విద్యా సంవత్సరం ముగిసేలోపు అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సమ్మర్ సీజన్‌లో భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలు బావులు, నదులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లకూడదని విద్యార్థులకు స్పష్టం చేయాలని సర్క్యులర్‌లో సూచించింది. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని, తిరిగితే వచ్చే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించాలని పేర్కొంది.పాఠశాల నోటీసు బోర్డులపై భద్రతా నియమాలను విధిగా ప్రదర్శించడంతో పాటు, తల్లిదండ్రులకు కూడా అవసరమైన సూచనలు చేయాలని ఏపీ స్కూల్ విద్యాశాఖ తెలిపింది. సెలవుల్లో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని, ఎండ వేడి నుండి వారిని రక్షించుకోవాలని.. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరింది. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు.

# కొత్త రాష్ట్రంలో రెండోసారి సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణ రాజకీయ చరిత్రలో 2019లో జరిగిన ఆర్టీసీ సమ్మె ఒక పెను సంచలనం. కేసీఆర్ ప్రభుత్వానికి, కార్మిక సంఘాలకు మధ్య జరిగిన ఆ సుదీర్ఘ పోరాటం అనేక మలుపులు తిరిగింది. 2019 అక్టోబరు 5న, సరిగ్గా దసరా పండుగకు ముందు రోజున ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి, జీతాల పెంపు వంటి 26 డిమాండ్లతో సుమారు 48 వేల మందికి పైగా కార్మికులు విధులను బహిష్కరించారు. పండుగ సమయంలో ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా, తమ డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదని కార్మిక సంఘాల జేఏసీ భీష్మించుకూర్చుందిసమ్మెపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత కఠినంగా స్పందించారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధుల్లో చేరని వారందరూ తమంతట తామే ఉద్యోగాల నుంచి డిస్మిస్ అయినట్లు ప్రకటించారు. ఆర్టీసీలో కేవలం 1,200 మంది మాత్రమే ఉద్యోగులు మిగిలారని, మిగిలిన వారందరినీ తిరిగి తీసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సమ్మె కాలంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ డ్రైవర్లను, కండక్టర్లను నియమించి బస్సులను నడిపింది. సుమారు 52 రోజుల పాటు సాగిన ఈ సమ్మెలో అనేక విషాదాలు చోటుచేసుకున్నాయి. ఉద్యోగాలు పోతాయన్న భయంతో, ఆర్థిక ఇబ్బందులతో సుమారు 25 మందికి పైగా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం, గుండెపోటుతో మరణించడం రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ వివాదం హైకోర్టుకు చేరింది. ఇరువర్గాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. కానీ, ప్రభుత్వం చర్చలకు మొగ్గు చూపలేదు. చివరికి, నవంబరు 25న కార్మిక సంఘాలు ఒక అడుగు వెనక్కి వేసి, ఎటువంటి షరతులు లేకుండా సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించాయి. తాము విధుల్లో చేరతామని చెప్పినప్పటికీ, ప్రభుత్వం వెంటనే వారిని అనుమతించలేదు, దీనితో మరో రెండు రోజులు సందిగ్ధత కొనసాగింది.నవంబరు 28న కేసీఆర్ తన వైఖరిని మార్చుకుని, కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కార్మికులు నా బిడ్డలు, వారు యూనియన్ నాయకుల మాట విని తప్పుదారి పట్టారు అని పేర్కొంటూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ప్రగతి భవన్‌లో కార్మికులతో కలిసి భోజనం చేసి, ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించే బాధ్యతను వారిపై పెట్టారు. అలా ఒక తీవ్రమైన పోరాటం ఊహించని విధంగా సుఖాంతమైంది.

# భారీ ప్రక్షాళనకు రేవంత్ ప్లాన్



హైదరాబాద్, ఏప్రిల్ 23, రాష్ట్ర పాలనా యంత్రాంగంలో తన మార్క్‌తో భారీ ప్రక్షాళనకు ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్ రెడ్డి. సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టరేట్ దాకా ఐఏఎస్ ట్రాన్స్‌ఫర్లలో ఉన్న అన్ని చిక్కులకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారట. అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌కు రెడీ అవుతున్నారట. రేవంత్ సరికొత్త కసరత్తు వెనుక మాస్టర్ ప్లాన్ ఏంటి?అధికార యంత్రాంగంలో మార్పులు, చేర్పులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. ఇందులో భాగంగా త్వరలోనే భారీగా ఐఏఎస్ ల బదిలీలు చేయబోతున్నారట. ఈసారి ట్రాన్స్‌ఫర్స్ కసరత్తు..ఇప్పటివరకు ఒక లెక్క..ఇక నుంచి మరో లెక్క అన్నట్లు నడుస్తోందట. రెండున్నరేళ్ల కాలంలో ఐదారుసార్లు ఐఏఎస్‌ల బదిలీలు చేసింది రేవంత్ సర్కార్. ఒక్కోసారి..పదుల సంఖ్యలో టాన్స్‌ఫర్లు చేసిన సందర్భాలున్నాయి. జిల్లా కలెక్టర్ల నుంచి మొదలుకుని..సెక్రటేరియట్‌లో ప్రిన్సిపల్, స్పెషల్ సెక్రటరీల వరకు..అందరికీ స్థానం చలనం కల్పించింది. అయితే..ఈ బదిలీల్లో జరిగిన చిన్న తప్పిదాలు? కింది స్థాయి అధికారుల నుంచి..పై స్థాయి అధికారుల వరకు..క్లాషెస్‌కు దారితీసింది.సీనియర్ వర్సెస్ జూనియర్ కోల్డ్ వార్ ఇష్యూ అయింది. గ్రేటరక్ కమిషనర్‌గా ఓ అధికారికి పోస్టింగ్ ఇచ్చిన సర్కార్..ఆయన కింద జోనల్ కమిషనర్‌గా..ఓ సీనియర్ ఐఏఎస్ ఉన్న విషయాన్ని కూడా గుర్తించలేకపోయిందట. దీంతో నొచ్చుకున్న సదరు సీనియర్ ఐఏఎస్ ఇగో హర్ట్ కావడంతో లాంగ్ లీవ్‌లో వెళ్లిపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది.అధికారుల్లో..తాము వేరయా అన్నట్లు..ఐఏఎస్ అధికారులు భావిస్తుంటారు..వ్యవహరిస్తుంటారు కూడా. ఇలా కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు..ఐఏఎస్‌ల మధ్య కూడా..గతంలో డిసిగ్నేషన్ పంచాయితీతో ఇగో క్లాషెస్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ మధ్య కన్ఫర్డ్ ఐఏఎస్‌లలో ఒకరికి స్పెషల్ సెక్రటరీగా పోస్టింగ్ ఇవ్వగా..ఆయనకంటే సీనియర్ ఐఏఎస్ సెక్రటరీగా ఉన్న సందర్భం ఎదురైంది. దీంతో సదరు ఐఏఎస్..వాట్ ఈజ్ దిస్ అంటూ బాగా ఫీల్ కావడంతో..అప్పటికప్పుడు సెక్రటరీని స్పెషల్ సెక్రటరీగా మార్చారట.ఇక టూరిజం శాఖలో అయితే ఇప్పటివరకు అరడజన్ మంది సెక్రటరీలు రావడం..పోవడం ఓ తంతుగా మారిపోయిందట. ఇక ఎన్నిసార్లు బదిలీలు జరిగినా.. హెల్త్ సెక్రటరీ సహా మరికొందరికి ఎందుకోగానీ స్థాన చలనం లేదనే టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా..ఒక్కోచోట..ఒక్కో రకంగా..ఐఏఎస్‌ల ట్రాన్స్‌ఫర్లలో జరుగుతున్న పొరపాట్లను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి..వీటన్నింటికి చెక్ పెట్టాలని భావిస్తున్నారట. మరోవైపు తెలంగాణ అధికారులకు కీలక పోస్టింగ్‌లు ఇవ్వడం లేదన్న విమర్శలకు కూడా చెక్ పెట్టాలన్న ఆలోచనలో రేవంత్ అండ్ టీం కసరత్తు చేస్తోందట. మరికొన్ని శాఖల్లో మంత్రులకు, ఐఏఎస్‌ల మధ్య జరుగుతున్న పంచాయతీలకు చెక్ పెట్టేలా షఫ్లింగ్ చేయనున్నారని తెలుస్తోంది.త్వరలో రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల సమూల బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది. కేవలం బదిలీలు అంటే ఒకరిని తీసి మరొకరిని పెట్టడం కాదు..పూర్తిగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కసరత్తు జరుగుతోందని అంటున్నారు. ముఖ్యంగా..సీనియర్, జూనియర్ల కోల్డ్ వార్, కన్ఫర్డ్ ఐఏఎస్, ఐఏఎస్‌ల మధ్య ఇగో క్లాషెస్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా ఎక్సర్ సైజ్ చేస్తోందట సర్కార్.కీలకమైన పోస్టుల కోసం జరుగుతున్న పోటీకి బ్రేక్స్ వేసి..ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి? ఎవరి సీనియారిటీకి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలని రేవంత్ రెడ్డి క్లియర్ కట్ డైరెక్షన్స్ ఇచ్చారట. దీనిలో భాగంగా..రేవంత్ మార్క్ అడ్మినిస్ట్రేటీవ్ రీషఫ్లింగ్‌తో న్యూటీమ్ రెడీ అవుతుందని టాక్. ఈ సారి జరిగే ఐఏఎస్‌ల బదిలీల్లో..అధికారుల లాబీయింగ్‌కు చెక్ పెట్టి..ఫెర్మామెన్స్, లాయల్టీ, ఎఫీషియన్సీకి పెద్దపీట వేయనున్నారట. ఇప్పటివరకు పనితీరు బాగా కనబరిచిన అధికారులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నది సీఎం ఆలోచన అంటున్నారు. మొత్తానికి రేవంత్ రెడ్డి తన మార్క్ మార్పులతో పర్ఫెక్ట్ టీమ్‌ను సెట్ చేసుకునే పనిలో బిజీగా ఉన్నారట. తన స్పీడ్‌కు అనుగుణంగా..క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులను ఎంపిక చేయనున్నారట. రేవంత్ మార్క్ ఐఏఎస్ టీమ్ ఎలా ఉండనుందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## వికారాబాద్ లో ప్రైవేటు బస్సుల పరుగులు

వికారాబాద్ డిపో నుంచి ఇప్పటివరకు ప్రైవేటు, 4 బస్సులు 16 ప్రభుత్వ బస్సులు కలిపి మొత్తం 20 బస్సులు బయటకు వెళ్లినట్టు డిపో మేనేజర్ నమ్రత తెలిపారు. ప్రభుత్వ బస్సులను ధ్వంసం చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆర్ టీ సీ సిబ్బంది మాత్రం మా డిమాండ్లు నెరవేరే వరకు శాంతి యుతంగా మా నిరసన ఆపేదే లేదని ఆర్ టీ సి సిబ్బంది అంటున్నారు.

## కోఠిలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

హైదరాబాద్పుత్లీబౌలి చౌరస్తాలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఫలక్ నుమా నుండి సికింద్రాబాద్ కు స్నేహితుడిని కలిసేందుకు మహ్మద్ ఉస్మానుద్దీన్(25) వెళుతున్నాడు. కోఠి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఓ కార్ డెక్కర్స్ షాపులో సేల్స్ మెన్ గా పని చేస్తున్నాడు. అఫ్జల్ గంజ్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాయిన్న కుటుంబంలో మళ్లీ..

హైదరాబాద్, ఏప్రిల్ 23, సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఆ కుటుంబంలో ఆనందాలు.. ఎటు చూసినా సంతోషాలు.. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాద బలంతో ఆయన ఆ ప్రాంతంలో మకుటం లేని మహారాజు లాగా వెలుగొందేవారు. ప్రతిరోజు ఆయన ఇల్లు చిన్నపాటి అసెంబ్లీని తలపించేది. సమస్యల మీద వచ్చేవారు ఆయనను కలిసి వెళ్లేవారు. ఆయన అక్కడికక్కడే సమస్యలకు పరిష్కార మార్గం చూపించేవారు. అందువల్లే ఆయన ఆ నియోజకవర్గంలో వరుసగా విజయాలు సాధించారు. టిడిపిలో.. తర్వాత భారత రాష్ట్ర సమితిలో కీలక నాయకుడిగా ఎదిగారు. అంతటి స్థాయికి ఎదిగిన ఆయన సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం చనిపోయారు. దీంతో ఆయన కుటుంబం ఒక్కసారిగా కుదుపునకు గురైంది. ఆ విషాదమే ఆ కుటుంబాన్ని కుంగ తీసింది అనుకుంటే.. వరుస విషాదాలు మరింత అగాధంలోకి నెట్టి వేశాయి.సికింద్రాబాద్ పరిధిలోని కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సాయన్న ఉండేవారు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు. ఆ తర్వాత ఆస్థానం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సాయన్న కుమార్తె లాస్య నందిత పోటీ చేశారు.. తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇవ్వడంతో వారంతా నమ్మారు.. సాయన్న సానుభూతి కూడా ఆమెకు ఉపకరించింది. ఫలితంగా లాస్య నందిత విజయం సాధించారు.. సరిగ్గా ఏడాది క్రితం లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.. దీంతో ఆ కుటుంబం ఒకసారిగా షాక్ లోకి వెళ్ళిపోయింది.సాయన్న చనిపోవడం.. లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఆ కుటుంబం మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది. నేపథ్యంలో సాయన్న భార్య గీత కూడా బుధవారం కన్నుమూశారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ఆమె తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందారు.. చికిత్స పొందుతూ బుధవారం కనుమూశారు.. దీంతో సాయన్న కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది.. గడచిన మూడు సంవత్సరాలుగా ఆ కుటుంబంలో మూడు మరణాలు చోటు చేసుకోవడం అందరిని కలచి వేస్తోంది.లాస్య నందిత చనిపోయిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేష్ విజయం సాధించారు.. లాస్య నందిత చనిపోయిన తర్వాత ప్రజల్లో సానుభూతి తమకు ఉపకరిస్తుందని గులాబీ పార్టీ నేతలు నమ్మారు. కానీ కంటోన్మెంట్ ఓటర్లు మరో విధంగా తీర్పు ఇచ్చారు. దీంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది.

# కాళేశ్వరంలో కొత్త ట్విస్టులు...

## పంతం నీదా...నాదా

హైదరాబాద్, ఏప్రిల్ 23, సర్కార్ విచారణ..బీఆర్ఎస్ అబ్జక్షన్..ఎట్టకేలకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను నిలిపివేసింది హైకోర్టు. కమిషన్ 655 పేజీల రిపోర్ట్ ఇస్తే..ఆ నివేదికతో పాటు కమిషన్ విచారణ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కారు పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టును నిలిపివేసింది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం. రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని స్పష్టం చేసింది హైకోర్టు.హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు లాంటిదంటూ బీఆర్ఎస్ అటాక్ స్టార్ట్ చేసింది. రాజకీయ కక్ష సాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మాని..మేడిగడ్డ పిల్లర్లకు రిపేర్లు చేయాలని మాజీ ఇరిగేషన్ మినిస్టర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.కాళేశ్వరం కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్ధించినట్లు కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఏ ఇష్యూపై అయినా కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని..కానీ ఆ కమిషన్ నిబంధనలు పాటించలేదని కోర్టు చెప్పిన విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. రేవంత్ సర్కార్ మాత్రం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. గురువారం జరిగే క్యాబినెట్‌లో భేటీలో డిస్కస్ చేసి సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలని భావిస్తున్నారట.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై రేవంత్ సర్కార్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడిన తీరుపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏకంగా తనను విచారణకు పిలిచే అధికారం జస్టిస్ నరసింహారెడ్డికి లేదంటూ కేసీఆర్ ఇచ్చిన రిప్లై అప్పట్లో చర్చకు దారితీసింది. ఈ విచారణ చట్ట విరుద్ధమని, రాజకీయ కక్షతో ఏర్పాటు చేశారని మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో జస్టిస్ నరసింహారెడ్డి విచారణ కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.ఇప్పుడు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై కూడా హైకోర్టుకెళ్లి మరీ ఆర్డర్స్ తెచ్చుకుంది బీఆర్ఎస్. అపోజిషన్‌లోకి వచ్చినప్పటి నుంచి కారు పార్టీని ఈ రెండు ఇష్యూస్‌లో ఆరోపణలు వెంటాడుతున్నాయి. అయితే ఈ అంశాలపై ఇప్పటివరకు తాము చేసిన పోరాటం ఫలించిందని..గులాబీ దళం హ్యాపీగా ఫీల్ అవుతోంది. రేవంత్‌ది రాజకీయ కక్ష సాధింపు చర్యగా రివర్స్ అటాక్ చేస్తోంది. ఈ రెండు ఇష్యూస్‌కు ఇంతటితో ఎండ్‌కార్డ్ పడ్డట్లేనా? వచ్చే ఎన్నికల వరకు కాళేశ్వరం చుట్టే రచ్చ జరగబోతోందా అనేది ఇప్పటికైతే సస్పెన్స్‌గానే ఉంది.మరోవైపు కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించలేదని బీజేపీ అంటోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందంలో భాగంగానే హైకోర్టు ఆర్డర్స్ వచ్చాయని ఆరోపిస్తోంది. సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే..బీజేపీ తమ విజ్ఞప్తిని తొక్కి పెట్టిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ నేతలను సేవ్ చేసేందుకు బీజేపీ ఆరాటపడుతోందని విమర్శిస్తోంది. బీజేపీ మాత్రం ఎంటైర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని రేవంత్ సర్కార్ లేఖ రాయలేదని చెప్తోంది. పైగా కాళేశ్వరం రిపోర్ట్‌తో పాటు..ఔఆూం నివేదికను బేస్ చేసుకుని విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని అంటోంది బీజేపీ. ఔఆూం రిపోర్ట్ ఆధారంగా ఒక్క మేడిగడ్డపై దర్యాప్తు చేస్తే ఒరిగేదేమి ఉండదని స్పష్టం చేస్తోంది.ఔఆూం కేవలం డ్యామ్ సేఫ్టీ, డిజైన్‌పైనే అభ్యంతరాలు తెలిపిందని..అవినీతిపై ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదని చెప్తోంది బీజేపీ. రేవంత్‌కు నిజాయితే ఉంటే..మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ చేయాలని లేఖ రాసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటూ బీజేపీ సేఫ్ గేమ్‌కు తెరదీసింది. ఇలా కమిషన్ చుట్టూ ట్రయాంగల్ వార్ నడుస్తోంది. ఎట్టకేలకు బీఆర్ఎస్ మాత్రం హ్యాపీగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే..తాము ఇంప్లీడ్ కావాలని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మాజీమంత్రి హరీశ్‌రావు ఢిల్లీ వెళ్లి లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో డిస్కస్ చేసి వచ్చారు. స్టేట్ సర్కార్ సుప్రీంలో పిటిషన్ వేస్తే..హైకోర్టు తీర్పు ఆధారంగా..సుప్రీంలో ఫైట్ చేయాలనేది బీఆర్ఎస్ ప్లాన్‌గా తెలుస్తోంది. ఎంటైర్ కాళేశ్వరం ఎపిసోడ్‌లో బీఆర్ఎస్‌కు ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగినా..కరెక్ట్ ఎన్నికల హీట్ మొదలయ్యే టైమ్‌కు హైకోర్టు ఇచ్చిన తీర్పు అడ్వాంటేజ్‌గా భావిస్తోంది గులాబీ దళం.

# కేటీఆర్ కవిత ఫైట్..



హైదరాబాద్, ఏప్రిల్ 23, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోసించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తొమ్మిదిన్నరేళ్లు రాష్ట్రాన్ని పాలించాడు. కొడుకు, కూతురు, అల్లుడు, సడ్డకుని కొడుకు ఇలా సకుటుంబ సపరివార సమేతంగా పాలనలో భాగస్వాములయ్యారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు కేసీఆర్ పార్టీని తిరస్కరించారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్‌లో కుమ్ములాటలు బయట పడ్డాయి. అధికారంలో ఉన్నప్పటి నుంచే ఆధిపత్య పోరు వార్తలు వచ్చినా నేతలు ఖండించారు. కానీ ఇప్పుడు అన్న చెల్లెలుకు పడడం లేదు.. బావా మరదలికి పడడం లేదు. దీంతో కూతురును ఒంటరి చేసి పార్టీనుంచి మెడలు పట్టి గెంటేసినంత పనిచేశారు. అయినా కూతురు బాపుకు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదు. అన్నను, బావనే టార్గెట్ చేస్తూ వచ్చింది. కానీ కొత్త పార్టీని లాంచ్ చేయబోతున్న కూతురు ఇప్పుడు బాపును కూడా టార్గెట్ చేసింది. మొత్తానికి అన్న చెల్లెలు గొడవలో చివరకు బాపే బలి అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.కవిత ఇప్పుడు విమర్శల కంచెను కుటుంబంలోకే మళ్లించినట్టు కనిపిస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా మాత్రమే స్పృశించిన కేసీఆర్‌పై కూడా ఆమె నేరుగా ప్రశ్నలు సంధించడం, ఆమె రాజకీయ పంథాలో స్పష్టమైన మలుపు అని చెప్పొచ్చు.కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి తాజాగా చేసిన వ్యాఖ్యలు కేవలం భావోద్వేగ స్పందనలా కాకుండా, తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపు నిర్మించాలనే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను టార్గెట్ చేయడం ద్వారా, బీఆర్ఎస్‌లోని అధికార కేంద్రాన్ని సవాల్ చేయడానికి కవిత సిద్ధమవుతున్నారనే భావన బలపడుతోంది.గులాబీ బాస్ కేసీఆర్ జగిత్యాల సభలో ప్రజలను తప్పుబట్టడం, ఉద్యమకారులకు స్థానం లేదనడం, మహిళల గౌరవాన్ని ప్రశ్నించడం వంటి అంశాలపై కవిత చేసిన వ్యాఖ్యలు కేసీఆర్ నేతృత్వంపై నేరుగా దెబ్బకొట్టేలా ఉన్నాయి. ఇవి కేవలం అసంతృప్తి వ్యక్తీకరణ కాదు, పార్టీ లోపల ఉన్న అధికార సమీకరణలను మార్చాలనే సంకేతాలుగా కూడా చదవొచ్చు.కేసీఆర్‌ను నేరుగా ఎదుర్కొంటేనే తన రాజకీయ స్థానం స్పష్టమవుతుందని కవిత భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కుటుంబ రాజకీయాల్లో ఉన్న బంధం కంటే రాజకీయ స్పష్టత ముఖ్యమని ఆమె నిరూపించాలనుకుంటున్నారన్న అభిప్రాయం ఈ పరిణామాలతో బలపడుతోంది.ఈ పరిణామం బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాల్లో పెద్ద మార్పుకు దారితీయొచ్చు. ఒకవేళ కవిత ఈ ధోరణిని కొనసాగిస్తే, ఇది కేవలం వ్యక్తిగత అసమ్మతి కాదు, తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి నిర్మాణానికి ఆరంభం కావచ్చు.

# కొనుగోలులో కొర్రీలు..

వరంగల్, ఏప్రిల్ 23, యాసంగిలో పెద్ద మొత్తంలో పండించిన మక్కల అమ్మకాలకు అన్నదాతలు ఆరిగోస పడుతున్నారు. దిగుబడికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటు చేసిన అరకొర కేంద్రాల్లో ఇప్పటికే వేల బస్తాల మక్కలు పేరుకుపోవడం, తేమ, ఇతర సాకులతో కొర్రీలు పెడుతుండడంతో రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునే పరిస్థితి లేక అగ్గువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోవలసిన పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మక్కలకు క్వింటాల్ కు 2,400 రూపాయలు చెల్లిస్తుండగా, అక్కడ రోజుల తరబడి నిరీక్షించే పరిస్థితి లేక ప్రైవేటు వ్యాపారులకు క్వింటాలకు కనిష్టంగా 1,500 నుండి గరిష్టంగా 1,900 వరకు విక్రయించి క్వింటాలకు 400 నుండి 500 రూపాయల చొప్పున నష్టపోతున్నారు. యాసంగి సీజన్లో జిల్లా వ్యాప్తంగా లక్షన్నరకు పైగా ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఎకరానికి తక్కువలో తక్కువ 25 క్వింటాళ్ల నుంచి 40 క్వింటాళ్ల వరకు పంట దిగుబడి వచ్చింది.ఫలితంగా జిల్లాలో ఎక్కడ చూసినా మక్కజొన్నలే కనిపిస్తున్నాయి. అయితే జిల్లా వ్యాప్తంగా 20 కొనుగోలు కేంద్రాలను మార్క్ఫెడ్ సంస్థ ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రాల్లో విక్రయించడానికి తెచ్చిన మక్కలతో కిక్కిరిసిపోవడంతో కొనుగోళ్లకు జాప్యం జరుగుతోంది. ఒక్కో రైతు 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లో మక్కలను విక్రయించడానికి పడికాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షించలేక, సాగు చేసిన మక్క పంట నిల్వను చూసుకునే పరిస్థితి లేక, వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎంతకు అంతకు అమ్మడానికి అన్నదాతలు ఆసక్తి చూపిస్తున్నారు. ఫలితంగా మార్క్ఫెడ్ సంస్థ ద్వారా మక్కలు విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతులు కొనుగోళ్లకు తేమ, ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలు మాత్రమే కొంటామని,ఇతర సాకులతో కొర్రీలు పెట్టడం వల్ల గత్యంతరం లేని పరిస్థితుల్లో అగ్గువకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తూ నష్టపోతున్నారు.ప్రైవేట్ ట్రేడర్లు ఇదే అదనుగా భావించి కనీసం మద్దతు ధరకు మక్కలు కొనకుండా, ఇష్టం ఉన్న ధరకు కొంటున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు, ఇటు ప్రైవేటు ట్రేడర్ల దోపిడీ వల్ల ఈ యాసంగి సీజన్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాసంగి సీజన్లో పండించిన మక్కజొన్న పంట వ్యాపారులకు లాభాల సిరులు కురిపిస్తుండగా, ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు మద్దతు ధర లభించక నష్టాల పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు మొక్కజొన్నలకు క్వింటాలకు కనిష్టంగా 1750 రూపాయలు మాత్రమే పెడుతున్నారని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి విక్రయించే పరిస్థితిలో సిద్ధం చేసిన మక్కలకు కూడా 1900 రూపాయలకు మించి ధర పెట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అమ్మకానికి సిద్ధం చేసిన పంట నిలువ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ట్రేడర్లకు విక్రయిస్తున్నట్లు రైతులు చెప్పారు. ప్రైవేటు ట్రేడర్లకు మక్కలు, ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల నుండి చార్జీల పేరుతో దోపిడీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా వే బ్రిడ్జి కాంటా వేయించినప్పటికీ, హమాలీ, కూలి, దడువాయి చార్జీల పేరుతో బస్తాకు 16 రూపాయల నుండి 23 రూపాయల వరకు కోత విధిస్తున్నారని రైతులు చెబుతున్నారు. నేరుగా వే బ్రిడ్జీ లో కాంట వేయించి ఆ చార్జీలను కూడా రైతులే చెల్లిస్తూ, ప్రైవేటు వ్యాపారికి చెందిన స్థలంలో అన్లోడ్ చేస్తున్నామని, అయినప్పటికీ ఇతర చార్జీల పేరుతో కోతలు పెడుతుండడంతో అటు తగ్గించి రెండు విధాలుగా తాము నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు.

# అందుబాటులోకి రానున్నఈ డ్రోన్...

హైదరాబాద్, ఏప్రిల్ 23, హైదరాబాద్లో డ్రోన్ల ద్వారా ఈ-కామర్స్ వస్తువులను డెలివరీ చేసేందుకు స్కై ఎయిర్ సంస్థ చర్యలు చేపట్టింది. వచ్చే ఏడాది నుంచి నగరంలో డ్రోన్ల ద్వారా వస్తువులను చేరవేయనుంది. ఇప్పటికే దేశంలోని పలు నగరాల్లో చేపట్టిన ఈ డ్రోన్ డెలివరీలు సక్సెస్ కావడంతో.. మిగిలిన నగరాలకు కూడా విస్తరిస్తోంది. దీనికి సంబంధించి తెలంగాణ సర్కార్తో కలిసి పనిచేయనుంది. హైదరాబాద్లో నిత్యం 3.75 లక్షల డెలివరీలు చేయాలని ఆ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం హైదరాబాద్ లాంటి నగరాల్లో ఏ వస్తువు కావాలన్నా అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఈ-కామర్స్ వెబ్సైట్లలో బుక్ చేసుకుంటున్నారు. ఇక జెప్టో, బిగ్బాస్కెట్, స్విగ్గీ ఇన్స్టామార్ట్ వంటి క్విక్ కామర్స్ కంపెనీలు 10 నిమిషాల్లోనే ఇంటి వద్దకు డోర్ డెలివరీ చేస్తున్నాయి. ఇందుకోసం నిత్యం వేల మంది గిగ్ వర్కర్లు ఈ ఈ-కామర్స్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ ఈ-కామర్స్ వస్తువుల డెలివరీకి డ్రోన్లు రంగంలోకి దిగనున్నాయి. హైదరాబాద్ నగరంలో వచ్చే ఏడాది నుంచి స్కై ఎయిర్ అనే సంస్థ డ్రోన్ల ద్వారా ఈ-కామర్స్ సేవలను అందించేందుకు చర్యలు చేపట్టనుంది.వచ్చే ఏడాది జులైలో హైదరాబాద్లో డ్రోన్ డెలివరీ సేవలను ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు హైసియా వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనలో స్కై ఎయిర్ సంస్థ స్పష్టం చేసింది. తెలంగాణ సర్కార్తో కలిసి స్కై ఎయిర్ మెడిసిన్స్ ఫ్రం స్కై ప్రాజెక్ట్లో ఇప్పటికే ఈ స్కై ఎయిర్ సంస్థ భాగం కావడం గమనార్హం. గురుగ్రామ్, బెంగళూరు వంటి నగరాల్లో ఈ-కామర్స్ అల్ట్రా ఫాస్ట్ డ్రోన్ డెలివరీ సేవలను స్కై ఎయిర్ సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది.ప్రస్తుతం ఢిల్లీలో నిత్యం 12 లక్షల డ్రోన్ డెలివరీలు చేస్తున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇక హైదరాబాద్ నగరంలో రోజుకి 3.75 లక్షల డ్రోన్ డెలివరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేసింది. సాధారణంగా 30 కిలోమీటర్ల దూరం నుంచి ఏదైనా వస్తువును డెలివరీ చేయాలంటే.. ప్రస్తుతం వాహనాల ద్వారా ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో దాదాపు 2 గంటల సమయం పడుతుంది. కానీ ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో హైపర్ లోకల్ డ్రోన్ డెలివరీ నెట్వర్క్ ద్వారా స్కై ఎయిర్ సంస్థ కేవలం 7 నిమిషాల్లోనే వస్తువులను డెలివరీ చేస్తుండటం విశేషం.గాలిలో డ్రోన్లు సేఫ్గా ఎగిరేందుకు వర్చువల్ స్కై టన్నెల్ ఏర్పాటు చేస్తారు. గోడౌన్ (వేర్హౌస్) నుంచి కస్టమర్ ఇంటి వరకు ఈ మార్గంలోనే ఆ డ్రోన్లు ప్రయాణిస్తాయి. ఆ రూట్లో ఇతర డ్రోన్లు ఉన్నాయా లేదా వాతావరణం ఎలా ఉందే చెక్ చేసేందుకు అన్మ్యాన్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ కూడా ఉంటుంది. అందుకోసం భద్రతపరంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులను తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఆయా ప్రాంతాల్లో బేస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తారు.కస్టమర్ల నుంచి ఆర్డర్ రాగానే ఆ బేస్ స్టేషన్ల నుంచి డ్రోన్లు ఎగురుతాయి. భూమికి 120 మీటర్ల ఎత్తులో ఈ డ్రోన్లు ఎగురుతాయి. ఇక కస్టమర్ వద్దకు చేరుకున్న తర్వాత భూమి నుంచి 20 మీటర్ల ఎత్తు వరకు దిగి.. ఆ వస్తువులను స్కైప్యాడ్ ప్రాంతంలో వదిలేస్తుంది. అయితే ఈ ప్రక్రియ మొత్తం 7 నిమిషాల్లో పూర్తి అవుతుందని స్కై ఎయిర్ సంస్థ తెలుపుతోంది. అక్కడి నుంచి ఆ వస్తువును డెలివరీ బాయ్ తీసుకుని.. చివరికి కస్టమర్కు అందిస్తారు. ఆ తర్వాత డ్రోన్ తిరిగి తన బేస్ స్టేషన్కు చేరుకుంటుంది. ఇక ఈ డ్రోన్లను ట్రాకింగ్ చేయడానికి, రియల్ టైమ్ నావిగేషన్ కోసం 5జీ మాడ్యుల్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో డ్రోన్ గరిష్ఠంగా 10 కిలోల బరువు మోస్తుంది.సాధారణ డ్రోన్లను కంటికి కన్పించే దూరం వరకే ఆపరేట్ చేస్తారు. కానీ ఈ ఈ-కామర్స్ సేవలకు ఉపయోగించే డ్రోన్లు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి.

అదే సమయంలో నగరంలో కంటికి కన్పించనంత దూరం వెళ్లాల్సి ఉంటుంది. దానికోసం బియాండ్ విజువల్ లైన్ ఆఫ్ సైట్ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. పైలట్, ఆపరేటర్, రిమోట్ లేకుండానే కొన్ని డ్రోన్లు ఆటోమేటిక్గా ఎగురుతాయి.కానీ అవి సరిగ్గా వెళ్తున్నాయా లేదా అనేది సిస్టమ్ పర్యవేక్షిస్తుంది. దారిలో పక్షులు, డ్రోన్లు ఉంటే సెన్సర్లు గుర్తించి వాటి నుంచి తప్పిస్తాయి. డ్రోన్ ఎగురుతున్నంతసేపు ఎప్పటికప్పుడు సమాచారాన్ని పంపిస్తూ ఉంటుంది. స్పీడ్, బ్యాటరీ, వాతావరణ పరిస్థితుల వంటి 255 రకాల సమాచారాన్ని డ్రోన్ బ్లాక్బాక్స్ రికార్డ్ చేస్తుంది. ఎమర్జెన్సీ సమయాల్లో డ్రోన్ సేఫ్గా ల్యాండ్ కావడానికి ఇన్బిల్ట్గా పారాచ్యూట్ ఉంటుంది.

# అనుభవం లేని డ్రైవర్లతో ప్రమాదాలు:
## బర్కత్పురా డిపో వద్ద జేఏసీ ఆగ్రహం

హైదరాబాద్ తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన ఆర్టీసీ సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బర్కత్పురా బస్ డిపో వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ రోజు ఉదయం డిపో నుండి బస్సులను బయటకు తీసే క్రమంలో ఒక బస్సు డిపో మెయిన్ గేటును బలంగా ఢీకొట్టింది.ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నియమించిన తాత్కాలిక డ్రైవర్లకు బస్సుల నిర్వహణపై కనీస అవగాహన లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని కార్మిక సంఘాలు ఆరోపించాయి.

# ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు...
## బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. గురువారం నాడు రాణిగంజ్ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగుల ధర్నాలో అయన పాల్గొని సమ్మెకు మద్దతు ప్రకటించారు.

తలసాని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలనే ఆర్టీసీ ఉద్యోగులు అమలు చేయాలని కోరుతున్నారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. 92 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఆర్టీసీ మనుగడకు ప్రభుత్వం ముప్పు తలపెడుతుంది. ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల శ్రమ, కృషి వెలకట్టలేనిది. ఎలెక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చి ఆర్టీసీ ఉద్యోగులను రోడ్డున పడేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.

ఎలెక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతోనే నడపాలి. డిమాండ్ లు అమలయ్యే వరకు ఆర్టీసీ ఉద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. బి ఆర్ ఎస్ నేతల ప్రోద్బలంతో నే ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని మంత్రులు మాట్లాడుతున్నారు.. సిగ్గుండాలి అలా మాట్లాడటానికి. ఎవడబ్బ జాగీరు అని డిపోలను ప్రయివేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర ఎంతో గొప్పది. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ లు న్యాయమైనవి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు.

# ఈ స్మార్ట్ యార్డులు

హైదరబాద్, ఏప్రిల్ 23,తెలంగాణలో ఇక స్మార్ట్ మార్కెట్యార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఐటీ, ఏఐ సాంకేతికతల వినియోగించనున్నారు. ఇకపై మార్కెట్ యార్డుల్లో క్రయవిక్రయాలు, లావాదేవీలు ఆన్లైన్లో నమోదు చేస్తారు.. ఈ మేరకు కొత్త సాఫ్ట్వేర్ను రూపొందించి అన్ని ఏర్పాట్లు చేస్తోంది మార్కెటింగ్శాఖ. ముందుగా గడ్డి అన్నారం మార్కెట్లో ఈ కొత్త సాఫ్ట్వేర్ను ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డుల్లో అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్యార్డులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మార్కెట్ యార్డుల్లో ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా, అక్కడి కార్యకలాపాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 198 మార్కెట్ యార్డులు ఉంటే.. వాటిలో కార్యకలాపాలు మాన్యువల్ పద్ధతిలో కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా దిగుబడి కూడా పెరుగుతుండటంతో మార్కెట్ యార్డులకు వచ్చే రైతుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఇలా మార్కెట్ యార్డులకు పంట ఉత్పత్తులు ఎక్కువగా వస్తుండగా.. ఆదాయం మాత్రం పెద్దగా పెరగలేదు.మార్కెట్ యార్డులకు ఆదాయం రాకపోవడానికి కారణాలను అధికారులు పరిశీలిస్తే.. యార్డుల్లో సరుకుకు సంబంధించిన వివరాలు నమోదు సరిగా జరగడం లేదని తేలింది. కొంతమంది వ్యాపారులు రసుములు కూడా చెల్లించకుండా క్రయవిక్రయాలు చేస్తున్నారు. మాన్యువల్ కారణంగా యార్డుల్లో అక్రమాలకు అవకాశం ఏర్పడింది. చాలామంది వ్యాపారులు రూ.లక్షల్లో రుసుములు చెల్లించకుండా తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే మార్కెట్ యార్డుల్ని డిజిటలైజ్ చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు ఐటీ, ఏఐ సాంకేతికతలతో స్మార్ట్ మార్కెట్యార్డు సాఫ్ట్వేర్ను సిద్ధం చేశారు.కొత్తగా రూపొందించిన ఈ స్మార్ట్ మార్కెట్యార్డు సాఫ్ట్వేర్ను ముందుగా గడ్డిఅన్నారం మార్కెట్లో ఉపయోగించాలని నిర్ణయించారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన మార్కెట్ యార్డుల్లో ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. మార్కెట్ యార్డుల ఎంట్రీ, వై బ్రిడ్జిల దగ్గర సెన్సార్లు అమర్చి కంప్యూటర్లకు కనెక్ట్ చేస్తారు. అలాగే ఏఐ సాయంతో సర్వైలెన్స్ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తారు.. అప్పుడు మార్కెట్లోకి వచ్చే వాహనాలు, సరుకులు, తూకం వివరాలు నమోదు చేయొచ్చు. మార్కెట్ యార్డుల్లో కొనుగోళ్లు సహా అన్ని వివరాలు ఈజీగా నమోదవుతాయి.. ఆన్లైన్లో రసీదులు కూడా ఉంటాయి. ఈ వివరాలు మొత్తం మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయానికి కూడా వెళతాయి. ఒకవేళ వ్యాపారులు ఎవరైనా రైతుల నుంచి పంటల్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కారణాలపై ఆరా తీసిన తర్వాతే ఆమోదం తెలుపుతారు. మొత్తం మీద తెలంగాణలో స్మార్ట్ మార్కెట్లు అందుబాటులోకి రానున్నాయి

# రెండో రోజు కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె
## మహేశ్వరం బస్ డిపో ముందు భారీగా పోలీసుల బందోబస్తు



మహేశ్వరం ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో మహేశ్వరం డిపో ముందు పోలీసులు భారీగా మొహరించారు. 12 ప్రైవేట్ బస్సులు రాత్రి డిపో కి రాకుండా బయట నుండి సర్వీసులు మొదలు పెట్టారు. మహేశ్వరం డిపో నుంచి బయలుదేరిన ఒక్క గవర్నమెంట్ ఆర్టీసీ బస్సు డిపో ముందు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు కార్మికులకు తీవ్రతోపులాట ఉద్రిక్తత నడుమ ఆర్టిసి బస్సు బయలుదేరింది. ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఆ వ్యక్తిని అంబులెన్సు లో హాస్పిటల్ కి తరలించారు.

# సింగపూర్ లో ఏపీ మంత్రుల పర్యటన





అమరావతి పోర్టు కార్యకలాపాలలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యాధునిక సాంకేతికతను వినియోగించే నిర్వాహకులలో ఒకటైన పోర్ట్ ఆఫ్ సింగపూర్ ఆథారిటీ ని మంత్రుల బృందం సందర్శించింది. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద, పూర్తిగా ఆటోమేటెడ్ టెర్మినల్గా అవతరించనున్న సింగపూర్ లోని సీఎస్యే ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ (ఁజయా) పోర్ట్ పనితీరును నేరుగా పరిశీలించారు.ర్టులో కంటైనర్ల తరలింపుకు డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, రిమోట్ కంట్రోల్ క్రేన్లను ఆపరేటర్లు నియంత్రించడం, స్మార్ట్ వ్యవస్థల ద్వారా షిప్పింగ్, లాజిస్టిక్స్, ప్రభుత్వ సంస్థల మధ్య సమాచారం వేగంగా, డిజిటల్ రూపంలో మార్చడం, రద్దీని తగ్గించడానికి, కంటైనర్ల కదలికలను ముందే పసిగట్టడానికి వాడుతున్న ంఎ సాంకేతికత, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ 'గ్రీన్ పోర్ట్'గా మార్చడం వంటి అంశాలను మంత్రులకు సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, బి.సి. జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# సిద్దిపేటకు రూ 500

హైదరాబాద్ బస్సులు బంధు ఉండడంతో ప్రైవేట్ వాహనాలు, కార్ల యజమానులు అందినకాడికి దోచుకుంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. సిద్దిపేట్ కు 6వందలు, ప్రజ్ఞాపూర్ కు 2వందలు చొప్పున వసూల్ చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. చర్చలు జరిపి బస్సులు యధావిధిగా నడిచే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తిరుపతి జిల్లాలో తీవ్ర విషాదం

## తల్లి, భార్యను చంపి వ్యక్తి ఆత్మహత్య..
## తండ్రిని రక్షించే క్రమంలో ఇద్దరు పిల్లలు మృతి

తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెంకటకృష్ణ పాలెం గ్రామం చాకలి వీధిలో మోహన్ అనే వ్యక్త తన తల్లి చంద్రకళ(65), భార్య హరిత(33), కొడుకు కౌశిక్(14), కూతురు హరిణి(12)తో కలిసి నివాసం ఉంటున్నాడు. హరిత ఇంటి వద్ద టైలరింగ్ చేస్తుండగా, హరిత సోదరుడు బాలకృష్ణతో కలిసి మండల కేంద్రంలో సిమెంట్ షాపు నడిపిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం భోజనం తెస్తానని ఇంటికి వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో, ఇంటికి వెళ్లి చూడగా విగతజీవులుగా పడి ఉన్న హరిత, చంద్రకళలను గుర్తించి బాలకృష్ణ పోలీసులకు సమాచారం ఇచ్చాడు.



మోహనే వారిని చున్నీతో మెడ బిగించి హత్య చేశాడని పోలీసులు గుర్తించారు. ఆదే రోజు మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లి తన మామ చనిపోయాడని పిల్లలను తీసుకెళ్లి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో, సాంకేతిక పరిజ్ఞానంతో మోహన్ ఆచూకీ కోసం పోలీసులు వెతికారు. పిల్లలను తన ద్విచక్ర వాహనంపై అనేక ప్రాంతాల్లో తిప్పి రాత్రి 7:15 గంటలకు పుత్తూరు మండలంలోని వేపగుంట రైల్వే స్టేషన్ సమీపంలో వాహనం ఆపి, ఒక్కసారిగా పట్టాలపై మోహనం? తల పెట్టాడు. చనిపోవద్దని ఎంత వేడుకున్నా స్పందించకపోవడంతో తండ్రిని పక్కకు లాగే ప్రయత్నం చేసే క్రమంలో 100 కిలోమీటర్ల వేగంతో వచ్చిన రైలు ఢీకొని తండ్రి, పిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు. మరోవైపు మోహన్కు ఎలాంటి ఆర్థిక, కుటుంబ సమస్యలు లేవని బంధుమిత్రులు చెప్పున్న క్రమంలో, కేసు నమోదు చేసి ఈ దుర్ఘటనకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# "ప్రజా రవాణా రక్షణే ప్రధాన ధ్యేయం
# ఆర్టీసీ బస్టాండ్ వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్త్"
## జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్నగర్ పట్టణంలోని ఆర్టీసీ నూతన బస్టాండ్ను జిల్లా ఎస్పీ డి.జానకి, గారు సందర్శించారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన ఎస్పీ , సమ్మె పరిస్థితుల్లో కూడా ప్రజా రవాణా సేవలు నిరంతరంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రత్యేకంగా, ప్రైవేట్ డ్రైవర్లు మరియు సిబ్బంది ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, వారికి పూర్తిస్థాయి పోలీసు రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు.

ప్రజా రవాణా వ్యవస్థకు అంతరాయం కలిగించే చర్యలు, బస్సులకు నష్టం కలిగించడం, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం వంటి కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోవడం లేదని హెచ్చరించారు. అటువంటి సంఘటనలు చోటుచేసుకుంటే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భనలో అదనపు ఎస్పీ ఔః రత్నం, ంఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఖీఓ) సంతోష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు , డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మొతిరాం, , టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా చేతన్ నితిన్ బాధ్యతలు స్వీకరణ




జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా చేతన్ నితిన్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. తరువాత జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేసారు. చేతన్ నితిన్ ఐపిఎస్., 2022 బ్యాచ్కు చెందిన అధికారి. గతంలో జనగామ ఏఎస్పి గా విధులు నిర్వర్తించారు.

## బస్సును ఢీకొన్న కారుముగ్గురికి గాయలు

కడప మైదుకూరు మండలం శ్రీనగరం వద్ద జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్సును కారు ఢీకొంది. తిరుపతి నుండి హైదరాబాదుకు వెళుతుండగా ప్రమాం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేయబోయిన సమయంలో ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులో వున్నట్లు సమాచారం. గాయపడ్డ వారిని మైదుకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు తరలించారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.





# చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కలర్ మ్యాపింగ్‌రంగులు చూపే దారి?
## చికిత్సకు సులభ మార్గంఅపోలో
## ప్రభుత్వ భాగస్వామ్యంతో వినూత్న ప్రయత్నం

చిత్తూరు, తేదీ23 నిత్యం భారీగా రోగులు వచ్చే చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇక దారి కోసం ఆందోళన అవసరం లేదు. రోగుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అపోలో?ప్రభుత్వ భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ 850 పడకల ఆసుపత్రిలో వినూత్నంగా కలర్ కోడెడ్ రూట్ మ్యాపింగ్ సిస్టంను అమలు చేశారు. ఓపి నుంచి ల్యాబ్, ఎక్స్రే, స్కానింగ్, మెడిసిన్ కౌంటర్ల వరకు ప్రతి విభాగానికి ప్రత్యేక రంగులను కేటాయించి, గోడలపై గీతలు, సూచికలతో స్పష్టమైన మార్గదర్శకాన్ని ఏర్పాటు చేశారు. దీంతో రోజుకు 2 వేల నుంచి 2,500 వరకు వచ్చే రోగులు ఎలాంటి గందరగోళం లేకుండా తమకు అవసరమైన విభాగాలకు సులభంగా చేరుకుంటున్నారు.ఇంతకుముందు విభాగాల విస్తృతి కారణంగా రోగులు సరైన దారి గుర్తించడంలో ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు, వృద్ధులు, నిరక్షరాస్యులు ల్యాబ్ పరీక్షలు, రేడియాలజీ సేవలు, మందుల పంపిణీ కేంద్రాలను కనుగొనడంలో ఎక్కువగా అయోమయానికి గురయ్యేవారు. స్పష్టమైన మార్గ సూచనలు లేకపోవడంతో ఒక విభాగం నుంచి మరొక విభాగానికి తిరుగుతూ సమయం వృథా కావడం, చికిత్సలో ఆలస్యం చోటుచేసుకునేది. కలర్ మ్యాపింగ్ విధానం అమలుతో ఈ సమస్యలు గణనీయంగా తగ్గి, రోగులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అపోలో యాజమాన్యం ప్రతి విభాగానికి ప్రత్యేక రంగులను కేటాయిస్తూ సమగ్ర కలర్ మ్యాపింగ్ విధానాన్ని రూపొందించింది. ఓపి నుంచే ప్రారంభమయ్యేలా మార్గాల వెంట గోడలపై రంగు గీతలు, బాణాలు, స్పష్టమైన సూచికలను ఏర్పాటు చేశారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, రేడియాలజీ, ల్యాబ్, మెడిసిన్ కౌంటర్ వంటి విభాగాలకు వేర్వేరు రంగులు కేటాయించడంతో, రోగులు సూచించిన రంగును అనుసరిస్తూ నేరుగా గమ్యస్థానానికి చేరుకుంటున్నారు. భాష తెలియకపోయినా, బోర్డులు చదవలేని పరిస్థితుల్లో కూడా ఈ విధానం సులభంగా అర్థమవుతోంది. దీంతో ఎవరినీ అడగాల్సిన అవసరం లేకుండా, తక్కువ సమయంలోనే సేవలు పొందే అవకాశం కలుగుతోంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించడానికే నా మొదటి ప్రాధాన్యత

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**
**పెంజేంద్ర గ్రామంలో ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్..**
**.ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే....**
**పలు సమస్యలను తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యే రాము...**
**.ప్రజల వద్దకు పాలన అందించడమే సీఎం చంద్రబాబు ఆశయం....**
**చిరుధాన్యాలతో ఎమ్మెల్యే రాముకు వినూత్నంగా స్వాగతం పలికిన గ్రామస్తులు..**
**.రైతులకు ప్రకృతి వ్యవసాయ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే....**

గుడ్లవల్లేరు: ప్రజల సమస్యలు పరిష్కరించడానికే నా మొదటి ప్రాధాన్యత అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అందుకే ప్రతి గ్రామంలో ప్రజా దర్బార్ పెట్టి నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నాననీ ఆయన పేర్కొన్నారు."గుడ్లవల్లేరు మండలం పెంజేంద్ర గ్రామంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముందుగా వివిధ రకాల చిరుధాన్యాలతో గ్రామస్తులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు."ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రాము, గ్రామస్తులు అందించిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి ఇక్కడే పరిష్కరించామనీ,పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తాననీ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతతో పని చేస్తానని ఆయన అన్నారు."ప్రజల సమస్యల పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం ప్రజల వద్దకే పాలన, అందించడమేనన్నారు. అనంతరం మండలంలోని బుక్ కీపర్ లకు ప్రభుత్వం అందించిన మొబైల్ ఫోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము.... ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫామింగ్ సంస్థ సమకూర్చిన ప్రకృతి వ్యవసాయ విత్తనాలను గ్రామస్తులకు అందించారు.

# యూపీలో రోడ్డు ప్రమాదం
# 11 మంది సజీవ దహనం

మిర్జాపూర్, ఉత్తర్‌ప్రదేశ్: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మిర్జాపూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం బుధవారం రాత్రి డ్రమ్మండ్‌గంజ్ ప్రాంతంలోని బర్కా మోడ్ సమీపంలో జరిగింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, కొండ దిగువ దారిలో వెళ్తున్న ఒక ట్రక్ అకస్మాత్తుగా బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను ఢీకొట్టింది. ఈ క్రమంలో ఒక కారు, బొలెరో వాహనం మరియు మరో ట్రైలర్‌ను ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వెంటనే బొలెరో మరియు కారు వాహనాల్లో మంటలు చెలరేగి అందులో ప్రయాణిస్తున్న వారు బయటకు రావడానికి అవకాశం లేకుండా పోయింది.ఈ దుర్ఘటనలో మొత్తం 11 మంది మృతి చెందగా, అందులో చిన్నపిల్లలు కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది ఒకే కుటుంబానికి చెందిన వారిగా సమాచారం అందుతోంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదానికి ప్రధాన కారణంగా ట్రక్ బ్రేక్ ఫెయిల్ కావడం అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మృతుల వివరాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ వ్యవహారంలో 15 మంది అరెస్టు



గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని వేరు వేరు పోలీస్ స్టేషన్ లలో ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడుతున్న 15 మంది ముద్దాయిల ను పోలీసులు అరెస్ట్ చేసారు.

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఐపిఎల్ ఒ సీజన్ కావడంతో బెట్టింగ్ ముఠాలు గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్లకు పాల్పడుతున్నాయి. రాబడిన సమాచారం మేరకు లాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బెట్టింగ్ ముఠా పై దాడులు చేశాం.. ఇస్లావత్ నాయక్ అనే ముద్దాయి నేషనల్ ఎక్స్ఛేంజ్ అనే యాప్ ద్వారా మరికొంత మందితో బెట్టింగ్ కి పాల్పడుతున్నాడని అన్నారు.

ఈ దాడిలో 1,25000 నగదు 10 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నాం మధ్యవర్తుల ద్వారా కేసు నమోదు చేశాం.. ఓల్డ్ గుంటూరు స్టేషన్ పరిధిలో బని రియాజ్ అనే అతను ఆఫ్లైన్ లో మరో ముగ్గురితో బెట్టింగ్ కి పాల్పడుతున్నాడు. రియాజ్ వద్ద నుండి 75,000 నగదు 3 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నాం. యువత ఈ బెట్టింగ్లపై ఆసక్తి ఎక్కువ చూపుతున్నారు. బెట్టింగ్ చెయ్యడం మూలంగా నష్టమే కానీ లాభం ఉండదు ప్రజలందరూ ఈ విషయం గమనించాలి. ఏపీ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 66గుడ్ ఎ యాక్ట్ ప్రయోగించి వీరందరి పై కేసు నమోదు చేశామని అన్నారు.

## అలరించిన బాలనాగమ్మ నాటకం
## వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో హైలైట్ గా నిలిచిన ప్రదర్శన





హైదరాబాద్, ఏప్రిల్ 23: బాలనాగమ్మ నాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రగతినగర్లోని శ్రీవేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈ నాటకాన్ని గురువారం ప్రదర్శించారు. 141 ఏళ్ల చరిత్ర ఉన్న శ్రీ శారదా విజయ నాట్యమండలి వారు ప్రదర్శించినబాలనాగమ్మ' నాటకం ప్రేక్షకుల నుండి విశేష ఆదరణ పొందింది. ఈ నాటకంలో బాలనాగమ్మ, అక్కచెల్లెళ్ల కష్టాలు, మాయల ఫకీర్ చేతిలో బందీ కావడం వంటి సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ముఖ్యంగా, మాయల ఫకీర్, సంగు వంటి పాత్రలు ప్రేక్షకుల కరతాళ ధ్వనులందుకున్నాయి. నాటకం ఆద్యంతం అర్థవంతంగా, రసాత్మకంగా సాగుతూ, నాటి నైతిక విలువలను గుర్తుచేసాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న కళాకారులు సినిమా మాదిరి కళ్ళకు కట్టారు. మాయలు ఫకీరు గా సురభి శివశంకర్, బాలనాగమ్మ పాత్రలో సురభి హేమ మాలిని నటనా కౌస్తుభాన్ని చాటారు. యిలా ప్రతి ఒక్కరూ పాత్రలో లీనమై నటించి మెప్పించారు. నటులు ఒకరితో ఒకరు పోటీపడి నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# శ్రీ భగీరథ మహర్షికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి

## జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -23 (ప్రజాబలం ప్రతినిధి)**శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

## రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ తంగళ్లపల్లి, ఏప్రిల్ -23 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఎంత ధాన్యం వస్తుందని, గన్ని బ్యాగ్స్ పై నిర్వాహకులను ఆరా తీశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. హమాలీలు ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో అన్ని





వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ తో శుభ్రం చేయించాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు.కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రానున్న సీజన్ లో రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏపీఎం, ఏవో తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 23 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి జూన్ 7 వరకు జిల్లావ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి.ఎ.రాందాస్, తెలిపారు.శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి గల వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ/పీఇటి ), కోచ్‌లు ఇస్తారని. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కలెక్టరేట్‌లోని రూమ్ నెం.19లో దరఖాస్తు చేసుకోవాలి.క్రీడాంశాలు - అథ్లెటిక్స్, కరాటే, యోగా, వాలీబాల్, క్రికెట్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో తదితర 13 క్రీడల్లో శిక్షణ ఉంటుంది.శిక్షణ పొందగోరే విద్యార్థులు https:// satgasc.telangana.gov.in/applynow వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ ఉచితం, పట్టణ ప్రాంతంలో స్వల్ప ఫీజు ఉంటుంది అని అన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మీటింగ్ కు హాజరైన కౌన్సిలర్

## పిల్లలతో ముచ్చటించిన ఊర్మిళ దుర్గేష్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా,**ఈరోజు గురువారం జోగిపేటలోని అంగన్వాడి రెండు సెంటర్ల పిల్లలను ఒకే దగ్గర మీటింగ్ పెట్టడం జరిగింది.అక్కడ ముఖ్య అతిథులు 14వ వార్డు కౌన్సిలర్ ఊర్మిల దుర్గేష్, ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది, రెండు అంగన్వాడీ స్కూల్ టీచర్లు డి.సావిత్రి, ఏ.చంద్రకళ, పిల్లలను ఒకే పాఠశాలలో మూడు సంవత్సరాల నుండి, అంగన్వాడి కేంద్రంలో చదివినటువంటి రెండు సెంటర్ల పిల్లలను ఒకే దగ్గర మీటింగ్ పెట్టడం జరిగింది.అందులో భాగంగా మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి స్కూల్లో పిల్లలకు అ ఆ లు, ఏ బి సి డి లు, బొమ్మలు కొన్ని చిలకల పేర్లు ఆటపాటలతో బొమ్మలు ఇవన్నీ బొమ్మల పేర్లు చెప్పడం జరిగింది, అంగన్వాడి ఆ పిల్లలకు ఆటపాటలతోటి మరియు అక్షరాభ్యాసం చెప్పడం ఇప్పుడు ఈ పిల్లలను ఒకటవ తరగతి నుండి కొంత మంది పిల్లలను పై చదువుల నిమిత్తం సి.పి.ఎస్ స్కూల్లోచేర్పించడంజరుగుతుంది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రానికి సంబంధించి ఆయమ్మలు, మరియు పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొనడం జరిగింది.



# అకాల గాలి బీభత్సవానికి కూలిపోయిన ఇండ్లను పరిశీలించిన తాసిల్దార్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23 ఏటూరునాగారం** ఏటూరు నాగారం మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వలన ఇంటి పై రేకులతో కూడిన పై కప్పులు ఎగిరిపోవడం చెట్లు విరిగి ఇండ్ల పై పడుట వలన ఇల్లు దెబ్బతిన్నాయని సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్వో జగదీష్ ఏటూరు నాగారం రామన్నగూడెం, కోయగూడెం ఎల్లాపూర్ , లంబాడి తండా, పాప్కాపూర్ గ్రామాలను సందర్శించి నష్టం వాటిల్లిన ఇండ్లను పరిశీలించడం జరిగినది.

మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం గాలుల వలన

మొత్తం 42 ఇండ్లు వర్షానికి దెబ్బతిన్నాయని

ఇందులో 41 పాక్షికముగా 1 పూర్తిగా దెబ్బతిన్నట్లుగా తెలిపినారు.



ఇట్టి నష్టం వాటిల్లిన ఇంటి వివరాలను నమోదు చేసి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు

# సింగరేణి బకాయిలను చెల్లించాలి

## - కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలి

## - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ జాతీయ నేత మాధవ నాయక్

కొత్తగూడెం సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రు. 50వేల కోట్లను వెంటనే చెల్లించి సంస్థ మనుగడను కాపాడాలని బిఎంఎస్ అనుబంధ ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ పేర్కొన్నారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని వద్ద సింగరేణి కోల్ మైండ్ స్టార్మిక సంఘ్ ఆధ్వర్యంలో నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు, కార్మికులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలు అయిన టీఎస్- జన్ కో, టీఎస్ ట్రాన్స్కో కు నిరంతరం బొగ్గు, విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ, సంబంధిత సంస్థలు చెల్లింపులను చేయకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం టీఎస్ జెన్కో వద్ద బొగ్గు సరాపర బకాయిలు సుమారు రూ. 20,000 కోట్లు, టీఎస్ ట్రాన్స్కో ( టీఎస్పీ సిసి) వద్ద విద్యుత్ సరఫరా బకాయిలు సుమారు రూ. 30,000 కోట్లు బకాయిలు పేరుకుపపోయి మొత్తం బకాయిలు రూ. 50,000 కోట్లకు పైగా చేరుకున్నాయని పేర్కొన్నారు. ఈ భారీ బకాయిల కారణంగా సింగరేణి పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగుల జీతాలు, భద్రత పరికరాలు, పన్నులు, కాంట్రాక్ట్ ఖర్చులు, సరఫరాదారుల చెల్లింపులు, విస్తరణ కార్యక్రమాలకు అవసరమైన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు నిలుపుదలపై కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో యాజమాన్యం తక్షణమే కార్పొరేట్ మెడికల్ బోర్డును పునరుద్ధరించి సేవలను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ గేట్ మీటింగ్‌లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘం డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్. పవన్ కుమార్, లట్టి జగన్మోహన్, జి. వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మొగిలిపాక రవి, జి. గోపికృష్ణ, బి. రాజేష్, రంజిత్, ఆత్రేయ, ఎం. సుధాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీడిల్ థెరపితో మోకాళ్ళ నొప్పులు మాయం

## - డాక్టర్ పోసాని పార్ధసారధి




ఎలాంటి శస్త్ర చికిత్సలు, వైద్య పరీక్షలు లేకుండా కేవలం నీడిల్ థెరపితో ఒకే సిటింగ్ లో మోకాళ్ళ నొప్పులను, తగ్గిస్తున్నామని, అరిగిన మోకాళ్ళను సైతం నయం చేస్తున్నట్లు డాక్టర్ పోసాని పెయిన్ క్లినిక్ వైద్య నిపుణులు డాక్టర్ పార్ధసారధి పోసాని తెలిపారు. మోకాళ్ళ నొప్పులతో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు చేసి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, శస్త్ర చికిత్స అవసరం లేకుండా నొప్పి తగ్గించే మార్గం నీడిల్ థెరపితో మాత్రమే సాధ్యం అని ఆయన సవాల్ విసిరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. నీడిల్ థెరపి చేయించుకుని కొద్దిపాటి ఆహార మార్పులు చేసుకుని తిరిగి ఆరోగ్యంగా జీవనం కొనసాగించవచ్చని డాక్టర్ పార్ధసారధి పోసాని తెలిపారు. అమెరికాలో సర్జన్ చేసి 30 ఏళ్ళు వివిధ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించిన తరువాత అనేక పరిశోధనల తరువాత కెనడా, చైనా, జపాన్ తదితర దేశాలు తిరిగిన తరువాత తనకు నీడిల్ థెరపి పట్ల ఆసక్తి పెరిగిందని, తన ప్రయోగాలు విజయవంతం అయ్యాక హైదరాబాద్ వచ్చి కూకట్ పల్లి జలవాయు విహార్ లో క్లినిక్ ప్రారంభించినట్లు చెప్పారు. కండరాలను శక్తివంతంగా చిరు వ్యాయామంతో మార్చుకుని జఠరాగ్ని శక్తి పెంపొందించుకునే ఆహారం తీసుకుని కఫం తగ్గించుకుంటే అనారోగ్యం దరి చేరదని డాక్టర్ పోసాని పార్ధసారధి తెలిపారు. తెల్ల బియ్యం అన్నం, జంక్ ఫుడ్, వైట్ షుగర్ స్వీట్స్, కూల్ డ్రింక్స్ పూర్తిగా మరచిపోవాలని ఆయన సూచించారు. ఆహారంలో చేదు ఉండేలా, ఆకుకూరలు ఎక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. గోరు వెచ్చని అల్లం పెప్పర్ వడగట్టిన నీటిని పడుకునే ముందు తీసుకుంటే ఆసుపత్రులకు వెళ్లే సమస్య ఉండదని ఆయన అన్నారు. మోకాళ్ళ గుజ్జు తగ్గిందని వైద్యులు చెప్పే మాటలు నమ్మవద్దని, శస్త్ర చికిత్సలు చేయించుకోవద్దని, ఒకే సిటింగ్ లో నీడిల్ థెరపి ద్వారా నయం చేస్తున్నట్లు డాక్టర్ పార్ధసారధి పోసాని వివరించారు. అమెరికా, కెనడా నుంచి కూడా తన దగ్గరకు వచ్చిన మహా మొండి కేసులను కూడా నయం చేసినట్లు ఆయన తెలిపారు. మోకాళ్ళ నొప్పులు, వెన్నెముక నొప్పులతో పాటు ఏ పెయిన్ అయినా నీడిల్ థెరపి ద్వారా నయం చేయవచ్చని చెప్పారు. ఆసక్తిగలవారు 99892 49359 ఫోన్ నెంబర్ లో అనుమతి తీసుకుని ఉచిత సలహాలు పొందవచ్చని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు డాక్టర్ మహ్మద్ రఫీ అభినందించి డాక్టర్ పార్ధసారధి పోసానిని సత్కరించారు.

# నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చూస్తాం: సర్పంచ్ కాకులమర్రి శ్రీలత




**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 23 ఏటూరునాగారం** అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులెవరూ అధైర్యపడవద్దని, బాధితులందరికీ ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకాల వర్షం రైతన్నల ఆశలపై నీళ్లు చల్లిందని, ఈ క్లిష్ట సమయంలో తాము రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు.



పంట నష్టం వివరాలను సేకరించి, ఆ నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో చర్చించి ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.నష్టపోయిన రైతులందరూ తమ వివరాలను మరియు సాగు ఆధారాలను (ఆధార్ కార్డు, పాస్ పుస్తకం) స్థానిక వార్డు మెంబర్లకు లేదా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (R.I)గారికి వెంటనే అందజేయాలని కోరారు.ప్రభుత్వం నుండి లభించే సహాయం ప్రతి రైతుకు అందేలా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సర్పంచ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు




వేడుకల్లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం నాయకులు ఉప్పరి శేఖర్, ఆస్కానీ మారుతిసాగర్ తదితరులు

భగీరథ జయంతి వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి కామెంట్స్...

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం

సగరులు సమస్యల పరిష్కారం కోసం ముందుంటాం

కలియుగంలో కూడా భగీరథుని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగుతున్నాం

శివుని తలలో ఉండే గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానీయులు భగీరథుడు

భగీరథ ప్రయత్నం అంటూ నేటి సమాజం ముందుకు సాగుతుందిబసవేశ్వరుడు పనిలోనే దేవుడు ఉన్నారని చెబితే..పని సాధించేవరకు ప్రయత్నం చేయాలని భగీరథుడు చెప్పాడు.అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే నేటి యువత ప్రేరణగా తీసుకోవాలిభగీరథున్ని దిక్సూచిగా తీసుకొని యువత ముందుకుసాగాలని పిలుపునిస్తున్నాం

### దోష నివారణకు దివ్య పుష్పయాగం

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తి పరవశంలో భక్తులు ఈ దివ్యోత్సవాన్ని దర్శించారు.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ కోదండరామస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు చేశారు.సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఊంజల్ మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం ఘనంగా జరిగింది. తులసి, చామంతి, మల్లె, గన్నేరు, కనకాంబరాలు, రోజా, తామర, కలువ తదితర 12 రకాల పుష్పాలు, ఆరు రకాల ఆకులతో కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామివారికి యాగం నిర్వహించారు.

# బాలికను ఢీ కొట్టిన టు వీలర్ అతివేగమే ప్రమాదానికి కారణం అంటున్న గ్రామస్తులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23 కన్నాయిగూడెం** కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతున్న 12 సంవత్సరాల బాలికను తుపాకులగూడెం నుండి ఏటూరు నాగారం వస్తున్న టూ వీలర్ అతివేగంతో ఒక్కసారిగా బాలికను ఢీకొట్టడంతో బాలిక కింద పడి స్పృహ కోల్పోయింది వెంటనే దగ్గర ఉన్న వారు అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు బాలికకు తలకు కాళ్లకు స్వల్పకాయాలు కావడంతో బాలిక పరిస్థితి బాగుందని వైద్యులు తెలిపారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నట్లు దర్యాప్తు చేస్తున్నారు

# నిన్న కురిసిన అకాల వర్షం మరియు ఈదురుగాలల వలన కూలిన ఇండ్లు మరియు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చినాయి.



**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 23 ఏటూరు నాగారం** చేతికి వచ్చిన పంటలు నేలపాలు కావడంతో అన్నదాతల ఆవేదనను అర్థం చేసుకున్న ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

వరి, మిర్చి, మక్కజొన్న, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురు గాళ్ళతో కూడిన వానకు వందలాది ఎకరాల్లో పంట నేలకొరిగాయి అదేవిధంగా ఇండ్లు పూర్తి స్థాయిలో నేలమట్టమయిందని తెలిపారు...

ప్రభుత్వ ప్రాథమిక నివేదికల ప్రకారం పంట నష్టాన్ని విస్తీర్ణతను, కూలిన ఇండ్లకు నష్ట పరిహారాన్ని ప్రభుత్వానికి అధికారులు అంచనా వేసి పంపించాలని అధికారులను కోరారు...



రైతులు, ఇండ్లు కూలిన బాధితులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భరోసానిచ్చారు...

ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిటమట రఘు, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్,జుఖుఎం వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, సర్పంచ్ గద్దల నవీన్,గార మహేష్, గద్దె జయకృష్ణ, బొల్లె పెద్దన్న, బొల్లె గాలిబ్, మోహన్, శ్రీను, వంకాయల భూమన్న, గార రవి, ఆవుల కృష్ణ, కేదారి, బంటు ఉదయ, పి రాంబాబు, సృజన్ తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల 30న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం.. జిల్లావైద్యఆరోగ్యశాఖ,



జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొౖట బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 11గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి,క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లుతెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు.వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన వెల్దండ విద్యార్థినీలు





వెల్దండ మండల పరిధిలోని చొక్కన్న పల్లి గ్రామానికి చెందిన కొమ్ము యాదమ్మ, నాగయ్య దంపతుల కూతురు హన్సిక, వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసరి రజిత, దాసరి లింగమయ్య (బద్రి) దంపతుల కూతురు దాసరి అఖిల జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటారు. హన్సిక, అఖిల లను గ్రామస్తులు, పలువురు అభినందనించారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత చదువులలో బాగా రాణించి మంచి స్థితిలో తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చి ఉన్నత స్థితిలో ఉండాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల తల్లిదండ్రుల కూడా కూడా పలువురు అభినందనలు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు.

# మీడియా కోసం ఖురాన్ పునాదులు (సోషల్ చార్టర్) ఇవి

1. సమాచారం యొక్క ధృవీకరణ: అల్లా ఎయిమైటీ ఇలా అంటాడు: "ఒక చెడ్డ వ్యక్తి మీ వద్దకు వార్తలతో వస్తే, దానిని పరిశోధించండి, మీరు అజ్ఞానంతో ప్రజలకు హాని కలిగించకుండా మరియు మీరు చేసిన దాని గురించి విచారం వ్యక్తం చేస్తే" ఖురాన్ 49:6). ధృవీకరణ లేకుండా సమాచారంపై చర్య తీసుకోకూడదనే సూత్రం ఈ పద్యం రెట్టింపు నష్టానికి దారి తీస్తుంది. ధృవీకరించబడని విషయాలను పంచుకునే వ్యక్తి, దాని కారణంగా సంభవించే ఈ హాని చర్యకు బాధ్యత వహిస్తాడు మరియు పాపి. 2, సామాజిక సంఘర్షణలో బాధ్యతాయుతమైన మార్పు బాధ్యత. ప్రసంగాలు, పవిత్ర ఖురాన్ సయోధ్య తాపజనక ధ్రువణాన్ని ప్రోత్సహిస్తుంది మరియు "న్యాయం చేయమని ఆజ్ఞాపిస్తుంది, ఖచ్చితంగా న్యాయంగా కాకుండా ఉన్నవారిని ఖచ్చితంగా ప్రేమిస్తుంది" (ఖురాన్ 49:9); అతని ప్రకారం, సంఘర్షణ సమయంలో కూడా న్యాయం నిలిపివేయబడదు. 3. అపహాస్యం మరియు అవమానం: అల్లాహ్ యొక్క సామెత ఏమిటంటే "ఒక వ్యక్తి మరొక ప్రజలను అపహాస్యం చేయకూడదు, బహుశా వారు వారి కంటే గొప్పవారు కావచ్చు" (ఖురాన్ 49:11). ఇంకా, అతను కూడా ఇలా అన్నాడు: "ఒకరినొకరు అవమానించుకోకండి మరియు ఒకరినొకరు ఆక్షేపణీయంగారి పిలవకండి. మారుపేర్లు" (ఖురాన్ 49;11). డిజిటల్ సంస్కృతి ఎగతాళిని వినోదంగా మార్చింది. మీమ్స్, ట్రోలింగ్ మరియు అవమానకరమైన ప్రచారాల రూపంలో, ఈ ధోరణి కీర్తి మరియు గౌరవాన్ని నాశనం చేస్తుంది. 4. సందేహం మరియు కుట్ర యొక్క మనస్తత్వశాస్త్రం: ది ఖురాన్ ఇలా హెచ్చరించింది: "ఓ మీరు నమ్మారు! చాలా అనుమానాలను నివారించండి, నిజానికి కొంత అనుమానం పాపం" (ఖురాన్ మానసిక బలహీనత కానీ నమ్మకాన్ని నాశనం చేసే నైతిక సమస్య 49:12). ఈ పద్యం కేవలం 5. ఉత్సుకత మరియు గోప్యత: అల్లాహ్ ఇలా అన్నాడు: "గూఢచర్యం చేయవద్దు" (ఖురాన్ 49:12) ఈ యుగంలో ఈ ఆదేశం చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. హ్యాకింగ్, ప్రైవేట్ చాట్‌లను లీక్ చేయడం, డాక్సింగ్, స్టాకింగ్, వ్యక్తిగత ఫోటోలను ప్రచారం చేయడం మరియు నిఘా సంస్కృతి వేగంగా పెరుగుతోంది. ఖురాన్ నైతిక వృత్తంలో గోప్యతను ఉంచుతుంది. పవిత్రత ఇతరులను బహిర్గతం చేయడంలో ముట్టడి శితప్పులురి మరియు గౌరవం యొక్క ఇస్లామిక్ విలువలతో విభేదిస్తుంది 6. వెక్కిరింపు మరియు గాసిప్ యొక్క ఆర్థిక వ్యవస్థ: ఖురాన్ యొక్క ప్రకటన "ఒకరినొకరు వెన్నుపోటు పొడిచుకోకండి, మీలో ఎవరైనా అతని మాంసాన్ని తినాలనుకుంటున్నారా? చనిపోయిన సోదరుడు? మీరు దానిని అసహ్యించుకుంటారు" (ఖురాన్ 49:12) . ఈ ద్వేషపూరిత రూపకం వెన్నుపోటు పొడిచడం కేవలం "సంభాషణ" మాత్రమే కాదు నైతిక హింస అని చూపిస్తుంది. సోషల్ మీడియా కుంభకోణం మరియు గాసిప్‌లపై అభివృద్ధి చెందడం, మానవ గౌరవాన్ని వినియోగించదగిన పదార్థంగా మారుస్తుంది. డిజిటల్ ఫిట్నా యొక్క ప్రధాన లక్షణం. మతం మరియు విశ్వాసాల దోపిడీ. భయం, కోపం లేదా గర్వం వంటి భావోద్వేగ ట్రిగ్గర్‌ల ద్వారా, మతపరమైన గుర్తింపు తరచుగా ప్రజలను సమీకరించడానికి తారుమారు చేయబడుతుంది మరియు దాని ఫలితం సామాజిక మరియు నైతిక అవినీతి రూపంలో వస్తుంది, ఇక్కడ మతం నైతిక సంస్కరణలకు బదులుగా సైద్ధాంతిక యుద్ధ సాధనంగా మారుతుంది. డిజిటల్ మీడియా ఒక కొత్త ప్రాంతంగా ఏర్పడింది. తప్పుడు సమాచారం సత్యం కంటే వేగంగా వ్యాపిస్తుంది మరియు భావోద్వేగ తారుమారు ప్రజా స్పృహను రూపొందిస్తుంది, ఈ ఫిట్నాను ఎదుర్కోవడానికి సాంకేతిక సవాలు మాత్రమే కాదు, మతపరమైన మరియు నైతిక బాధ్యత కూడా.

## ఘనంగా తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ శత జయంతి వేడుక ..... ఉపాధ్యాయులు కే.గోపాలస్వామి పదవి విరమణ వేడుక...



బిజినపల్లి మండలంలోని పాలెం గ్రామంలో తోటపల్లి సుబ్రమణ్యంమెమోరియల్ హైస్కూల్ (టీఎస్ఎం హెచ్ఎస్) లో గురువారం శ్రీ తోటపల్లి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ జయంతి వేడుకలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డ్రాయింగ్ మాస్టర్ కే.గోపాలస్వామి 40 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏయిడెడ్ స్కూల్ కావడంతో ఒకే పాఠశాలలో 40 ఏండ్ల పాటు ఈప్రాంత విద్యార్థులకు డ్రాయింగ్ లో నైపుణ్యం నేర్పించడంతో ఎంతో మంది ఆర్టిస్టులుగా, సివిల్ ఇంజనీయర్ చదువుల్లో,ప్లానింగ్ డ్రాయింగ్ కు తోడ్పాటు అందించాయని కొనియాడారు. ఉపాధ్యాయుడిగానే కాకుండా ఆలయ అభివృద్ధిలో,పాలెం గ్రామాభివృద్ధిలో చురుకుగా ఉన్న గోపాలస్వామి భవిష్యతులో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సంఘం నేతలు ఆయనను శాలువాలు మెమంటోలతో ఘనంగా సన్మానించారు,పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు గాడి సురేందర్, కందాడై శ్రీనివాసచారి, మోహన్ బాబు,వెంకటేశ్వర్ రెడ్డి, జహిందర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,మధు దయానందరావు, ఈశ్వరమ్మ,సునీత, యశోద,శివలీల,ప్రకాష్ బాబుజి,కుటుంబ సభ్యులు కే.రాధ, మంజీరా కళ్యాణ్ కుమార్,సింధూర రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ సుప్రియడాక్టర్ సూర్యనారాయణ,డాక్టర్ శ్రీ ప్రియ, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశం

### వేసవిలో పిల్లలకు సెలపోన్ లకు దూరంగా ఉంచండి ప్రధానోపాధ్యాయులు కే సుదర్శన్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**:పుల్కల్ మండలం లోని సింగూర్ ప్రభుత్వ పాఠశాల లో,చదువుతున్న పిల్లల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులు ఈ వేసవిలో దృష్టి సారించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,అన్నారు. గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు,పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న బోజనశాల, క్రీడా మైదానం, పాఠశాల పరిసరాలను మేము దగ్గర ఉండి చూసుకుంటున్నాము. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను, తిలకించారు, వాటి వలన విద్యార్థుల కు మెదశక్తి అనేది పెరుగుతుంది అన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రులకు పలు సూచనలను చేశారు. ఈ వేసవి సెలవులలో విద్యార్థులకు స్టడీ హవర్స్, అలవాటు చేయించండి. ఏండలు ఎక్కువ గా



ఉండటం వలన పిల్లలను వడ దెబ్బలు తగిలే అవకాశం ఉంది.ఏండాలలో ఆటలు ఆడకుండా స్టడీ అవర్స్అలవాటుచేయించండి. సాయంత్రం పూట ఆటలు ఆడేలాచూసుకోండి. పాఠశాల పున:ప్రారంభం లో పాఠశాలకు విద్యార్థుల హాజరు శాతం, పిల్లల పరిరక్షణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఐఎఫ్‌బీ ప్యానల్ టీవీల ద్వారా కంప్యూటర్ విద్యను కూడా తప్పనిసరి టివి లలో చూపించండి అని అన్నారు, ,వేసవిలో పిల్లలకు సెలపోన్ లకు దూరంగా ఉంచండి వాటికీ అలవాటు పడితే పిల్లలు చదవడం అనేది మర్చిపోయి సెల్ ఫోన్ లకే అలవాటుఅయిపోతారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. సుదర్శన్, సత్యం, ప్రహలేద్, యాదగిరి, ప్రసాద్ శర్మ, సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ -23** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు మేడే పోస్టర్‌ను యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, మే 1న జరుపుకునే మేడే కార్యక్రమాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన మేడేను ఘనంగా కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సరిపల్లి నరేష్, నాయకులు గుడిసె మల్లేశం, కుమ్మరి రాము, కీసర శ్రీనివాస్, సిహెచ్ అనిల్, బొడ్డు శ్రీనివాస్, సావనపల్లి శ్రీనివాస్ తో పాటు 20 మంది కార్మికులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ కు రేడియేషన్ థెరపీతో అరుదైన చికిత్స




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం)**ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖమ్మం ప్రాంతం చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని తెలిపారు . ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు . ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ ( శ్వాసనాళికను తెరవడం) చేశారు . తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్స్) వ్యాపించి , అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది . అంతటి వృద్ధాప్యం మరియు బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని , నయం చేయడం కష్టమని భావించారు . సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది . మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి , క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి స్కాన్ మరియు బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు . ఆమె వయస్సు మరియు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని , రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారు . ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు . ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు . చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు . మెదడు కణితులు , ప్రోస్టేట్ , ఊపిరితిత్తులు , కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స . ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం మరియు రోగి ఒత్తిడిని తగ్గించడం . దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చు యమహా ఎల్ ఐ ఎన్ ఏ సి తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసింది . ఈ సాంకేతికత కచ్చితత్వం మరియు భద్రతను మెరుగుపరచడమే కాకుండా , ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుంది అని డాక్టర్ ప్రదీప్ కరుమంచి అన్నారు . భారతదేశంల ఎం ఆర్ ఎల్ ఐ ఎం ఎ సి మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం శ్రీధర్ రావు బాల కృష్ణ నాగార్జున పాల్గొన్నారు

## జోగిపేటలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్య వ్రత్,మరణించిన విషయం తెలుసుకొని వెంటనే వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జోగిపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సత్య వ్రత్, అనారోగ్యంతో మరణించిన సమాచారం తెలుసుకున్న, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, వెంటనే వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, సత్యవ్రత్, పార్థివ దేహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు, వారితో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు

## జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి. జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం. ప్రకాష్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23 ములుగు** గురువారం మొదటిరోజు మున్సిపాలిటీ ములుగు జనగణన, ఇండ్ల గణన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి గేస్ట్ హౌస్ ములుగు లో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళికా అధికారి మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, మొత్తము 33 ప్రశ్నలతో కూడిన వివరాలు ఉంటాయని ప్రతి ప్రశ్నకు తగిన సమాదానాన్ని సరిగా నమోదు చేయాలన్నారు. తొలుత మే 11 నుంచి జూన్ 9 వరకు సర్వే చేపడతామని ఆ తర్వాత రెండో విడత 2027 ఫిబ్రవరిలో జనాభా గణన సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ములుగు మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ ఇంచార్జ్ అధికారిగా వ్యవహరిస్తారు. ఏ.మధుసూదన్, డి. వెంకటేశ్వర్లు పర్యవేక్షకులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో భూక్య లాల్, గణాంకాధికారి, హమీద్, మాస్టర్ ట్రైనర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**ప్రజాబలం ప్రతినిధి (వేములవాడ ఏప్రిల్ -23)** వేములవాడ పట్టణంలోనీ 12 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రవేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 484 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయించారని రానున్న రోజులలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామతీర్థపు కృష్ణవేణి హరీష్, తుమ్ మధు, కొక్కుల బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ సౌజన్య, వార్డ్ ఆఫీసర్ రొండి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

